ఆపదలో ఉన్నాడని ఆదరిస్తే అసలుకే ఎసరు పెట్టిన బావ కొడుకు

➤ మిగతా 2వ పేజిలో..

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

ఎరువులు విత్తనాలు పంట రుణాలు రైతులకు వెంటనే అందించాలి

3

సూర్యాపేట | శుక్రవారం | 14-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 110 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ప్రధాని మోడీ ఇటలీ పయనం

### జి 7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ



**న్యూఢిల్లీ, జూన్13** ( నిజం చెపుతాం న్యూస్ )
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటలీకి పయనమయ్యారు. ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రారంభమైన జీ7 దేశాల వార్షిక సదస్సులో ఆయన

➤ మిగతా 2వ పేజిలో..

## భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్

### మరోమారు నియామకానికి ప్రధాని మోడీ ఆమోదం



**న్యూఢిల్లీ, జూన్13** ( నిజం చెపుతాం న్యూస్ ) : ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్

➤ మిగతా 2వ పేజిలో..

## తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

- తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు
- ఎపిని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా
- తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా
- ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా
- సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం
- శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న సిఎం చంద్రబాబు



**తిరుమల,జూన్ 13**( నిజం చెపుతాం న్యూస్ )
టిటిడి నుంచే పాలనా ప్రక్షాళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండదు. నేటి నుంచి ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్‌తో ముందుకు వెళ్తానిని ప్రకటించారు. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెందాలి. తెలుగు రాష్ట్రాలకు పెద్దగా రెంటికీ మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశుని దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన.. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు.తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారన్నారు. తాను ఏ కార్యం చెయ్యాలన్నా ముందుగా తన కుల దైవమైన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్‌లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్ష్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను. శ్రీవారిని ఒక్కటే కోరుకుంటా. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటానని అన్నారు. హైదరాబాద్‌ని 1.0 విజన్‌తో అభివృద్ధి చేశాను. అప్పుడు

➤ మిగతా 2వ పేజిలో..

## శకుని పాచికల్లా ఎన్నికల ఫలితాలు

- ఇవిఎంలపై దేశవ్యాప్త చర్చ జరగాలి
- మండలిలో గట్టిగా పోరాటం చేసే దమ్ము ఉంది
- వైకాపా ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన జగన్



**విజయవాడ,జూన్ 13** : ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వైకాపా అధ్యక్షుడు జగన్ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం..

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం ప్రోత్సహిస్తాం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం, జూన్13** నిజం చెపుతాం న్యూస్ ) : ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏపీలో విలీనమైన ఐదు టీఎస్

➤ మిగతా 2వ పేజిలో..

## విమానయాన రంగాన్ని ఆధునీకరిస్తాం

- పేదలకు అందుబాటులోకి విమాన సర్వీసులు తెస్తాం
- కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ నాయుడు
- నమ్మకంతో బాధ్యత అప్పగించిన మోడీ,చంద్రబాబులకు కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ, జూన్13** నిజం చెపుతాం న్యూస్
కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో మధ్యాహ్నం 1:10 గంటల సమయంలో కేంద్ర పౌర విమానా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దేశంలో అత్యంత పిన్న వయసులో కేంద్ర కేబినెట్ మంత్రి పదవి రామ్మోహన్ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్రీకాకుళం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు తనకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్ర మోదీ.. పౌర విమానయాన శాఖ అప్పగించారన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్ని శాఖలను మోదీ కోరారని మంత్రి చెప్పుకొచ్చారు. 'కేంద్రమంత్రిగా బాధ్యతలు

➤ మిగతా 2వ పేజిలో..

## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

- స్వయం సమృద్ది సాధించేలా కృషి
- బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, జూన్13** నిజం చెపుతాం న్యూస్ )
బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్

➤ మిగతా 2వ పేజిలో..

## సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

- రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్13** నిజం చెపుతాం న్యూస్ )
గత ప్రభుత్వం రూ. 9వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ

➤ మిగతా 2వ పేజిలో..

## నాంచారిపేట ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం

➤ మిగతా 4వ పేజిలో..

## ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

➤ మిగతా 4వ పేజిలో..

## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

**మొదటిపేజీ తరువాయి..** కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్టీ, రైల్వే మినిస్టీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## ప్రధాని మోడీ ఇటలీ పయనం

**మొదటిపేజీ తరువాయి..** పాల్గొననున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. జీ7 చర్చల్లో భాగంగా కృత్రిమ మేధ, ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా, గ్లోబల్ సౌత్ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే ఇతర నేతలతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జీ7 దేశాల సదస్సు (జూన్ 13-15) ప్రారంభమైంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా, బ్రిటన్ ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో, రిషి సునాక్, జర్మనీ ఛాన్స్‌లర్ ఓలాఫ్ షోల్జ్ తదితర నేతలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. జార్జియా మెలోనీ వారికి స్వాగతం పలికారు. ఇదిలాఉండగా.. గతేడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జరిగిన జీ7 దేశాల సదస్సుకు మోదీ హాజరైన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఇతర ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు.

## భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

**మొదటిపేజీ తరువాయి..** దభోల్ ను మరోసారి నియమించింది. 'ఎన్‌ఎస్‌ఏ'గా ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీకాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్‌ఎస్‌ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న అజిత్ దభోల్ తొలిసారి ఎన్‌ఎస్‌ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో 1945లో జన్మించారు. 1968 బ్యాచ్‌కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్‌గా పదవీవిరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం ప్రోత్సహిస్తాం

**మొదటిపేజీ తరువాయి..** గ్రామాల భవితవ్యంపై వైఖరి చెప్పాలని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ కోరింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఎన్‌ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 10వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 2000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థినుల యూనిఫాంలను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేయగా, మహిళలకు కటింగ్, బటన్, బటన్‌హోల్ మిషన్లను ఆపరేట్ చేయడంలో శిక్షణ ఇచ్చారు.

## మండలిలో మెజార్టీ కోసం యత్నం

**పట్టు బిగించే పనిలో అధికార కాంగ్రెస్**

**హైదరాబాద్, జూన్13 :** మండలిలో పట్టు సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. అసెంబ్లీలో సరిపడా బలం ఉండటంతో ఈసారి మండలిపై దృష్టి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానా ల్లో విజయం సాధించింది. మిత్రపక్షమైన సీపీఐ ఒక సెగ్మెంట్లో గెలిచింది. దీనికి తోడు ఇటీవల జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణెళిశ్ విజయం సాధించడంతో కాంగ్రెస్, సీపీఐ బలం 66కు చేరింది. కీలక బిల్లులు పాస్ కావాలంటే మండలిలోనూ మెజార్టీ కావాలి. కానీ 40 మంది సభ్యులున్న శాసన మండలిలో కాంగ్రెస్ బలం కేవలం నలుగురే. 21 మంది సభ్య లుంటే ఈజీగా బిల్లులు పాసయ్యే అవకాశం ఉంది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాకపోవడం, పలు చోట్ల డిపాజిట్లు కోల్పోవడం, 15 స్థానాల్లో మూడో స్థానానికి పడిపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో నిస్తేజం అలుముకుంది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు రెడీ అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్ట్రాటజీ మార్చినట్టు తెలుస్తోంది. ముందుగా ఎమ్మెల్సీలను జాయిన్ చేసుకోవడంపైనే దృష్టి సారించినట్టు సమాచారం. 40 మంది ఎమ్మెల్సీలు ఉన్న శాసన మండలిలో కాంగ్రెస్ బలం నాలుగు మాత్రమే! 2019 నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీ జీవన్ రెడ్డి కొనసాగుతుండగా, తాజాగా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా గెలిచారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల సెగ్మెంట్ నుంచి ఇటీవలే తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచారు. దీంతో కాంగ్రెస్ బలం నాలుగుకు చేరింది. ఎంఐఎం, బీజేపీలకు ఒక్కో సభ్యుడు చొప్పున ఉన్నారు. మిగతా 34 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం.

# తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి..** చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్‌కి వచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. నేను జైలులో ఉన్నప్పుడు నన్ను ఆదుకున్నది కుటుంబ వ్యవస్థనే. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికి పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం.' అని చంద్రబాబు చెప్పారు. పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తా. ఆర్థిక అసమానతలు లేని విదంగా చర్యలు చేపడుతాం. టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభం అవ్వాలి. నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యూ వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. దురదృష్టం వల్ల అమరావతి, పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుందన్నారు. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. మంచిని ప్రోత్సహిస్తా.. రౌడీయిజాన్ని అణచి వేస్తా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తిరుమలలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఔషధ మొక్కలను పెంచి అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలకు వస్తే ఆరోగ్యం పెరగాలి అన్నదే తన సంకల్పం అన్నారు.

# శకుని పాచికల్లా ఎన్నికల ఫలితాలు

**మొదటిపేజీ తరువాయి..** అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. శాసనసభలో అధికార పార్టీ నోరు కట్టడి చేసే అవకాశం ఉందని జగన్ అన్నారు. శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు. ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశర చేశారు. ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధమైనట్లు చర్చ జరుగుతోంది.. టీడీపీ నేతల దాడులకు గురైన బాధితులను పరామర్శించాలని ఎమ్మెల్సీల సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత జరిగిన దాడులపై కేంద్రానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం..

# విమానయాన రంగాన్ని ఆధునీకరిస్తాం

**మొదటిపేజీ తరువాయి..** చేపట్టడం చాలా ఆనందంగా ఉంది. భగవంతుడు, మా నాన్న ఎర్రన్న నాయుడు ఆశీస్సులు నాకు ఉన్నాయి. బాధ్యత రావడానికి కారణమైన చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం తెలుగు ప్రజలకు ధన్యవాదాలు. పౌర విమానయాన శాఖ కేటాయించిన మోదీకి కృతజ్ఞతలు. దేశంలో, ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి సాధిస్తున్న రంగం విమానయాన రంగం. యువతకు బాధ్యత ఇస్తే సమర్ధవంతంగా నిర్వహిస్తారని మోదీ నాకు ఈ బాధ్యత అప్పగించారు. నా శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తాను. 100 రోజుల ప్రణాళిక తయారు చేస్తాం. 2047 నాటికి సివిల్ ఏవియేషన్‌లో ఏ కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలు రూపొందిస్తాం అని వివరించారు. అలాగే సామాన్య ప్రయాణికుల కోసం ఈస్ ఆఫ్ ఫ్లయింగ్‌పై దృష్టి పెడతాం. పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖను నిర్వహిస్తాం. భవిష్యత్తులో 100 శాతం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని రామ్మోహన్ చెప్పారు. 'ఎయిర్ పోర్టుల నిర్మాణం వేగంవంతం చేస్తాం. సామాన్యులకు విమానయాన రంగాన్ని చేరువ చేస్తాం. విమానయాన రంగానికి పునాదులు వేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యులకు విమాన ప్రయాణం చేరువైంది. జ్యోతిరాదిత్య సింధియా సూచనలు తీసుకున్నాను. డీజీ యాత్రను విమానాశ్రయా లకు విస్తరిస్తాం. సివిల్ ఏవియేషన్ ఆఫ్ ఇండియా బెస్ట్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు. మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్స్. వారిద్దరి లిడర్ షిప్‌లో పౌర విమానయాన శాఖను ముందుకు తీసుకువెళతాను. భోగాపురం ఎయిర్ పోర్టును రికార్డు సమయంలో పూర్తి చేసి విమానాలు ల్యాండ్ చేస్తాం. విజయవాడ, తిరుపతికి కనెక్టివిటీ పెంచుతాం. రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తానని వివరించారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్‌ను ఏపీ నుంచి ప్రారంభిస్తాను. ఏపీ, తెలంగాణ సహా రాష్ట్రాల వారిగా విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం. విజయవాడ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేస్తాం. విజయవాడ ఎయిర్ పోర్టు కనెక్టివిటీ పెంచుతాం' అని కేంద్ర మంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

# వలంటీర్ వ్యవస్థను రద్దుచేయలేదు

**మొదటిపేజీ తరువాయి..** ఉత్కంఠ కొనసాగుతోంది. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ఇంకా రద్దు కాలేదని స్పష్టం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో తాత్కాలికంగా వారిని విధుల నుంచి దూరం పెట్టినట్లు చెప్పారు. వాలంటీర్లు.. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తుందని, వారిని ప్రజాసేవ కోసం వినియోగించుకుంటుందని చెప్పారు. ప్రజలకు ఇంటి వద్దే పింఛను అందించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కటిగా అన్ని హామీలు నెరవేరుతాయని తెలిపారు. శాఖలవారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తామన్నారు. అలాగే వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ పెన్షన్ అందిస్తామని అన్నారు. వలంటీర్లతో రాజీనామా చేయించి జగన్ రోడ్డున పడేశారని మండిపడ్డారు. సచివాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చంద్రబాబు కేబినెట్ మంత్రులు తొలి అధికారిక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుమాట్లాడారు. ఏపీ ప్రజల్లో 5 సంతకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత భరోసా ఇచ్చారు. డీఎస్సీ మీద మొదటి సంతకం అని చెప్పారు...ఆ మాట నిలబెట్టుకున్నారు. జగన్ యువతను గంజాయి డ్రగ్స్‌కు బానిస చేశారు. ఈ రోజు నిరుద్యోగులకు చంద్రబాబు శుభవార్త ఇచ్చారు. 16307 పోస్ట్ లు భర్తీకి సంతకం చేశారు. జగన్ మెగా డీఎస్సీ వేస్తాం, ప్రతి ఏడు వేస్తాం అన్నారు అయితే డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను మోసం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం.ల్యాండ్, మైన్, సాండ్‌లను గత వైసీపీ ప్రభుత్వం లూటీ చేసింది. భవిష్యత్తులో ప్రజల ఆస్తులను కొల్లగొట్టే పరిస్థితి. అందుకే ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారు.రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారు. గత ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేసింది. పెన్షన్ల విషయంలో మాజీ సీఎం జగన్ ఎన్నో అబద్దాలు చెప్పారు. పెన్షన్లపై మూడో సంతకం చేసి రూ.3 వేలు నుంచి 4 వెలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆ పింఛనును అధించేందుకు 3 వ సంతకం పెట్టారు' అని నిమ్మల రామానాయుడు తెలిపారు.ఈ రాష్ట్రంలో 35 రూపాయలు పెన్షన్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారు. రూ. 200 నుండి రూ. 2000 కు గతంలోనే చంద్రబాబు పెంచారు. జగన్ 1000 రూపాయలు 4 సంవత్సరాలకు పెంచారు దీనివల్ల రూ.30 వేలు నష్టం కలిగించారు. చంద్రబాబు పెన్షన్‌ను ఆయన హయాంలో 2800 రూపాయలు పెంచారు. వృద్ధులు, దివ్యాంగులను రాజకీయాలకు జగన్ వాడుకున్నారు. వారి ప్రాణాలు తీశారు. ఇంటికి పెన్షన్ ఇవ్వకుండా వారిని బలిగొన్నారు. జులై 1వ తేదీన 7 వేల రూపాయలు ఇంటి వద్ద పెన్షన్ ఇస్తాము. 4 వ సంతకం అన్న క్యాంటీన్ లు ఏపీలో ఏర్పాటు చేశారు. రోజుకు 3 పూటలా రుచికరమైన భోజనం, టిఫిన్ అందించాలని నిర్ణయించారు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్‌ను అక్కడి డీఎంకే ప్రభుత్వం కొనసాగించింది. 5 వ సంతకం యువత కోసం స్కిల్ సెన్సెస్ చేయాలని చేశారు. యువత లోని వినూత్న స్కిల్స్ పైన చంద్రబాబు చర్చించారు. అందుకే స్కిల్ సెన్సెస్ కోసం 5 వ సంతకం చేశారు. డిపా÷-టం÷-మెంట్ వారీగా రివ్యూ చేసి పరిస్థితి తెలుసుకొని శ్వేత పత్రాలు ఇస్తాం. జులై నెల ఒక్క నెలల్లోనే రూ.5000 కోట్లు పెన్షన్ల కోసం అవసరం అవుతాయి. మంత్రి పవన్ కళ్యాణ్, చంద్రబాబు, పురంధేశ్వరి మీటింగ్ చూస్తే ఆ పాలనకు, ఈ పాలనకు తేడా కనిపిస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

**మొదటిపేజీ తరువాయి..** ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. 6 నెలల్లో చాలా ప్రాజెక్టులు సందర్శించానని.. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చాలా అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ పూర్తి అయ్యాక సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం రూ. 2654 కోట్ల తో అయ్యే ప్రాజెక్టును రూ. 20,000 కోట్లు పెంచి ప్రజాధనాన్ని మాజీ సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టి కూడా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం వచ్చిన వెంటనే రివ్యూ చేసి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయటానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఆగస్ట్ 15 వ తేదీలోగా ? ప్రాజెక్ట్ పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పేరు మీద విచ్చల విడిగా డబ్బులు ఖర్చుపెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కానీ ఈ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 15 వ తేదీ నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్ష ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు.

# ఎమ్మెల్యే సామెల్ పై అసత్య ఆరోపణలు చేస్తే... ఖబర్దార్



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి. గోవర్ధన్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 13 నిజం చెపుతాం

తుంగతుర్తి దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎఐసిసి నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మందుల సామెల్ టికెట్ తెచ్చుకొని అనతి కాలం ప్రచారములో సుమారు 52,000 పైచిలుకు మెజార్టీతో ఘన విజయం సాధించాడు. అనంతరం జరిగిన ఎంపీ అంతకన్నా ఎక్కువగా ఎంపీ అభ్యర్థి చామలి కిరణ్ కుమార్ రెడ్డి రెండు లక్షల 22 వేల మెజార్టీతో ఘన విజయం సాధించడంలో తుంగతుర్తి నియోజకవర్గ ఏకంగా 70000 వేల మెజార్టీ సాధించింది. ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మానం మల్లన్నకు 18 వేల పైచిలుకు మెజార్టీ సాధించుటలో ఎమ్మెల్యే అవిరాల కృషి చేశారని వారిని కొనియాడారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి చీకటి ఒప్పందాలతో ఇసుక మాఫియా చేసినటువంటి స్వార్థపరులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు చేస్తున్న దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వ్యక్తిగత ఇబ్బందులు ఉంటే కూర్చొని మాట్లాడుకోలే తప్ప పార్టీకి నష్టం కలిగించే విధంగా వాట్సప్ సృష్టించి ఇస్తా రాజ్యాంగ రాసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం భావ్యం కాదని హెచ్చరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి సమస్యలు నా కూసోని పరిష్కరించుకోవాలని కోరారు. హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గం అభివృద్ధిలో ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నాయకత్వంలో నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం పనులు నిర్వర్తిస్తున్నారని, విమర్శలకు తావు లేదని, అభివృద్ధి, మా లక్ష్యమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్యంతో పనిచేసి అధిక సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ ఓబీసీ సెల్ నాయకులు రుద్ర రామచంద్రు నల్లు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న కటకం సూరయ్య కొండారాజు ఉప్పుల రాంబాబు యాదవ్, బొంకూరి సుమన్ బొంకురి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వెంపటి ....గ్రామ యువత



వాట్సాప్ గ్రూపు ద్వారానే 60 వేల రూపాయలు... జమచేత

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 13 (నిజం చెపుతాం)

మనిషిగా పుట్టిన తర్వాత మానవత్వంతో మెలగాలి. విభిన్న కుటుంబాల పట్ల దయ, సానుభూతి చూపించాలి. వాళ్లకు చేతనైనంత సాయం చేయాలి. వారి పట్ల మానవత్వంతో మెలగడం వల్ల సమాజంలో గౌరవం దక్కుతుంది. అందుకు నిదర్శనమే వెంపటి గ్రామ ప్రజల ధార్మానికథ తో పాటు యువత మానవత్వం. గ్రామంలో ఎవ్వరికి ఆపద వచ్చిన మేమున్నామంటూ పెద్ద మనస్సు తో ముందుకు వచ్చి వెంపటి గ్రామ వాట్సాప్ గ్రూపులలో సమాచారం ఇవ్వడంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి కొండంత భరోసాను కల్పిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న వెంపటి గ్రామ ప్రజలకు యువతకు సలాం. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొడారి రామక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎప్పటిలాగే వాట్సఅప్ గ్రూపులో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో సమాచారం ఇవ్వడంతో గ్రామ ప్రజలు, యువత పంపిన డబ్బులు ?60,000 రూపాయలు రాగ విగ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో ?16000 రూపాయలతో పాటు 25 కేజీల బియ్యం ఆ కుటుంబానికి అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అట్టి ఆర్థిక సహాయాన్ని గురువారం గ్రామ యువకులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా సొంత గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు. వెంపటి గ్రామాన్ని ఆదర్శంగా చేసుకొని మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రజలు యువత ముందుకు వచ్చి పేద ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అప్పుడే నిజమైన మానవత్వం ఉంటుందని పలువురు పేర్కొన్నారు...

## ఎరువులు విత్తనాలు పంట రుణాలు రైతులకు వెంటనే అందించాలి.




ఆత్మకూర్ ఎస్ జూన్ 13 జూన్ 13 (నిజం చెబుతాం): రైతులకు విత్తనాలు ఎరువులు పంట రుణాలను వెంటనే అందజేయాలని కోరుతూ గురువారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ కాలం నడి నెత్తికి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల ప్రణాళిక ప్రకటించలేదు. అది నయా సర్కార్ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం ఒకవైపు రుతుపవనాలు తరుముకొస్తుంటే విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. విత్తనాలు అందించలేని సర్కార్ రైతుల వీపులపై లాటీలు మోగిస్తున్నారు. అందవలసిన రైతుబంధు రుణమాఫీ బోనస్ లు బోగస్ వాగ్దాలేనా అని అన్నారు. రైతుల న్యాయమైన సమస్యలతో పాటు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వెంకటకృష్ణ ,నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న, సంజీవరెడ్డి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, వీరా నాయక్, వీరయ్య కొరివి అంజయ్య, బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో దివ్య ఆటోమొబైల్ షాప్ ప్రారంబించిన ఎన్, ఎస్, జి టీం ఢిల్లీ కమాండెంట్ , సత్తార్ ఖాన్-



కోదాడ,జూన్13(నిజం చెపుతాం)

కోదాడలో దివ్య ఆటోమొబైల్ షాపును ఈరోజు ఢిల్లీ ఎన్ఎస్జి (నేషనల్ సెక్యూరిటీ గార్డ్ టీం కమాండర్, సత్తార్ ఖాన్ ఈరోజు షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అత్యధిక సదుపాయాలతో వాహన రంగానికి ఉపయోగపడే ప్రతి వస్తువు ఈ షాప్ లో దొరకటం అభినందనీయం అన్నారు. కోదాడ చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అవకాశాన్ని, వినియోగించుకావాలి అన్నారు. వ్యాపారంలో నమ్మకం చాలా గొప్పదన్నారు. షాప్ యాజమాని, దివ్య ఆటోమొబైల్ ప్రొప్రైటర్ నేమా రామ్ పటేల్ పుష్పగుచ్చానందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇంకొక చీఫ్ గెస్ట్ శ్రీ మంగల్ రామ్ జై మెయిల్ ఇట్టి కార్యక్రమానికి హుజూర్నగర్ సిఐ చరమంద రాజు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆటోమొబైల్స్ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## క్రీ.శే ముల్లంగి దాసు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సామినేని రమేష్



కోదాడ,జూన్13(నిజం చెపుతాం)

కోదాడ మున్సిపల్ పరిధి రెండో వార్డ్ తమ్మర బండ పాలెం కాలనీకి చెందిన కీర్తిశేషులు అయిన ముల్లంగి దాసు పెద్దకర్మ కార్యక్రమమునకు సామినేని రమేష్ ,పాల్గొని దాసు చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా సామినేని రమేష్ మాట్లాడుతూ దాసు సేవలు మర్వలేనివని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాస్టర్ ఎన్. గంగరాజు గొర్రె నరేష్, పెద్దపంగు రాజారావు, చిన్నం జాన్ బాబు, బచ్చల కురి జార్జి ఇంకా కొంతమంది గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని ముల్లంగి దాసు యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, దాసు ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క కుటుంబ సభ్యులకు మనో ధర్యం కలిగి ఉండాలని ప్రగాఢ సానుభూతినితెలియజేసినారు

## వేతనాల కోసం యూరో పెన్ కమిటీ తీసుకున్న ఏ ఎన్ ఎం ల ఎదురుచూపులు



పెన్ పహాడ్ జూన్ 13 నిజం చెపుతాం:

చాలీచాలని వేతనాలకు తోడు ప్రతినెల సక్రమంగా వారి ఖాతాల్లో వేతన నగదు జమ కాకపోవడంతో యూరోపియన్ కమిటీ తీసుకున్న ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా చెపితే తమ ఉద్యోగ నికి ఏసరు వస్తుంది ఏమో అనే భయంతో వారిలో వారే కుమిలిపోతున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా యూరోపియన్ కమిటీ తీసుకున్న ఏఎన్ఎంలు 28 మంది ఉన్నారు. వారిలో పెన్ పహాడ్ మండలంలో ముగ్గురు మిగతావారు వివిధ మండలాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ మే నెలకు సంబంధించిన వేతనాలు రావలసి ఉంది తరచూ బ్యాంకుల వద్దకు వెళ్లి తమ ఖాతాలో వేతనానికి సంబంధించిన నగదు జమ అయిందేమోనని చూస్తున్నట్లు పేరు చెప్పటానికి ఇష్టపడని ఈసీ ఏఎన్ఎం నిజం న్యూస్ తో వాపోయారు పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో తమ పిల్లలకు కావలసిన పుస్తకాలు దుస్తులు కొనుగోలు చేయాలన్న చేతిలో నగదు లేక ఏమి చేయాలో తెలియక తీవ్ర మనోవేదనకు లోనవుతున్నామని తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా వైద్యాధికారి కోటాచలంను వివరణ కొరకు చారవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఈసీ ఏ ఎన్ ఎం లకు వేతనాలు ప్రతి నెల ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెలుగు సిసి చెన్నయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



పెన్ పహాడ్ జూన్ 13 నిజం చెప్తాం:

పెన్ పహాడ్ మండల కేంద్రంలో సత్యా గార్డెన్లో వెలుగు సిసి చెన్నయ్య దశదిన కర్మకు హాజరైన వారి స్నేహితులు సహచర మిత్రుడు చెన్నయ్య అకాల మరణం చెందడంతో వారి దశదినకర్మ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభకు మేక వెంకన్న, గజ్జల వెంక రెడ్డి , గుమ్మడవెల్లి శీను , రేసు శ్రీనివాస్ , గుజ్జ రవీందర్ , మద్దెల నాగయ్య , హాజరై స్వర్గీయ చెన్నయ్య కి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం రూపాయలు 34000/ లు వారి కుటుంబానికి అందజేసినారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చినారు .

# ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై దాడి కి నిరసనగా గాంధీ బొమ్మ వద్ద నిరసన




మిర్యాలగూడ టౌన్ జూన్13 (నిజంచెపుతాం):

మిర్యాలగూడ టౌన్ లో గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ,యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై సోమవారం రోజున జరిగిన దాడిని ఖండిస్తూ మిర్యాలగూడ టౌన్ ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ పై ఇలాంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ లింగస్వామికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ కుట్టు మెషిన్ దినోత్సవం...




లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో

జేరేడు చర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ కుట్టు మెషిన్ దినోత్సవం ను పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో జానపాడు రోడ్డు నందు ప్రధాన బట్టల షాపుల ముందు కుట్టు మిషన్ వృత్తితో జీవనం సాగిస్తూ 30 సంవత్సరాలుగా వృత్తిని సాగిస్తున్న ముగ్గురిని మహెబెల్లి శంకర్ జ్యోతి లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడమైనది ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ వృత్తిని 30 సంవత్సరాలు గా పనిచేసుకుంటూ ప్రధాన వీధిలో పనిచేస్తున్న వీరిని గుర్తించి సేవే లక్ష్యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ సభ్యులు ఎస్కే యూసుఫ్ గుండ్రెడ్డి సైదిరెడ్డి మూలగుండ్ల వెంకట్ రెడ్డి మాతంగి సైదులు కొనతం ఆదిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నాడని ఆదరిస్తే అసలుకే ఎసరు పెట్టిన బావ కొడుకు

### భూమి ఇప్పించాలని వృద్ధురాలి ధర్నా



మోతె జూన్ 13 ( నిజం చెపుతాం )

పార్టీ గొడవలతో వచ్చి భూమి కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు, పురుగుల మందు డబ్బా తో ధర్నా చేసిన వృద్ధురాలు .ఎర్ర కమలమ్మ భర్త పెద వెంకట్ రెడ్డి వయస్సు 85 కాగా. కమలమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన. ఎర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి జానయ్య తన స్వంత భావ కొడుకు అయిన. శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట జిల్లా ఆత్మకూరు యస్ మండలం ఇస్తాల పురం గ్రామానికి చెందిన వ్యక్తి పార్టీ గొడవల కారణంగా ,మా ఇంటికి వచ్చి చదువు కోవడం కోసం డబ్బులు కావాలని. అప్పుగా తీసుకొని. ఉద్యోగం వచ్చాక తీసుకున్న డబ్బులు వడ్డీ తో సహా ఇస్తానని చెప్పాడని. తెలిపింది. నాభర్త ను .హాస్పిటల్ కు తీసుక వెళు తున్నట్లు. చెప్పి మోసపూరితంగా. 2016 లో సర్వే నంబర్ 121/ఆ, 11 ఎకరాల 02 గుంటలు. సర్వే నంబర్ 124 .లో 3 ఎకరాల 34 గుంటలు గిఫ్ట్ డి డి, క్రింద సుమారు గా 14 ఎకరాల 36 గంటల భూమి నీ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని 2017 లో రైతు బంధు డబ్బులు ఎకౌంట్ లో జమ కావడం లేదని పలువురి అధికారులకు పిర్యాదు చేయగా అట్టి భూమి నీ పేరు పైన లేదని ఎర్ర శ్రీనివాస్ రెడ్డి పైన ఉన్నదనీ తెలిపారు ఇట్టి విషయమై గ్రామ పెద్దల సమక్షం లో పంచాయితీ పెట్టగా 7 లేదా 8 నెలల లోపు పూర్తి గా పట్టా మార్పిడి చేస్తానని చెప్పినప్పటికీ నేటికీ మార్చలేదని వాపోయింది 2018 నవంబర్ నెల 21 వ తేదీన నాభర్త ఆరోగ్యం బాగాలేక పోవడం తో హైదారాబాద్ కు తీసుక వెళ్ళి మరు నాడు నా భర్త వెంకట్ రెడ్డి కి ఉదయం ఎనిమిది గంటల కు పెరుగు అన్నం పెట్టాడని అన్నం తిన్న కొద్ది సేపటికే నాభర్త చని పోయాడని గోడు గోడున విలపించింది నా భర్త మరణం అనంతరం సుమారు 5 నెలల వరకు నేను కోలుకోలేదని ఆ తరువాత మళ్ళీ నా భూమి నాకు పట్టా చేయించాలని అడగటం తో నన్ను తీవ్రంగా కొట్టి చిత్ర హింసలు పెట్టాడని రోదిస్తూ చెప్పింది ఇంటి స్థలం సుమారు 13 గుంటలు ఉండగా కొంత ఇంటి నిర్మాణం చేసుకున్నానని మిగతా భూమి నా భర్త మృతి తో అప్పులు కావడంతో సుమారు 4 గుంటలు అమ్మటం జరిగిందని మరి కొంత భూమిలో జి యో టవర్ నిర్మాణం చేయగా చదువు రాని నాకు జి యో టవర్ నిర్మాణం డబ్బులు రాకుండా శ్రీనివాస్ రెడ్డి భార్య పై రాయించు కున్నాడని నేను ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవిస్తున్నానని నాకు పిల్లలు లేక పోవడం తో ఆపదలో ఉన్న నా భావ కొడుకని చేరదీస్తే మోస పూరితంగా భూమిని పట్టా చేసుకున్నాడని నా భర్త చావుకు కారణమైన శ్రీనివాస్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని తహసీల్దార్ సంఘమిత్ర ను కోరుకుంటూ తెలిపింది.



## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట,జూన్13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలంలోని సాధువెల్లి గ్రామంలో పురాతనమైన శివాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి.దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించాలని,దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.దేవాదాయ శాఖ నిబంధనల మేరకు,దేవాదాయ శాఖ అకౌంట్ లో 10 లక్షల రూపాయలు డిపాజిట్ చేశామని. దేవాదాయ శాఖ ఇచ్చే 40 లక్షల రూపాయలు త్వరగా మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పులుగం రవి,నాయకులు సుంకే ప్రసాద్, డొంకేన బాలరాజు,గణేష్,చిర్ర రాజిరెడ్డి,సప్పిడి సత్యనారాయణ ,కే.మనోహర్, లక్ష్మణ్,దయాకర్, మీసా వెంకటేష్,డి. పాండు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ శ్రీరామ కూరగాయల మార్కెట్ నూతన కమిటీ అధ్యక్షులుగా దేప రాజు



చౌటుప్పల్,జూన్13 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ గురువారం సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షులుగా దేప రాజు, ఉపాధ్యక్షులుగా పిల్లల మర్రి జగదీష్, బొబ్బిళ్ళ కాలేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా పిల్లల మర్రి యాదగిరి,నిమ్మల మల్లేష్,గుండ్ల శంకరయ్య,పల్చం రాములు,ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్ పాషా, కార్యదర్శిగా యాట రాజు,కోశాధికారిగా అబ్దుల్ రషీద్, సంస్కృతిక కార్యదర్శిగా పాశం వెంకటేష్,ప్రచార కార్యదర్శిగా కొడాలి దిలీప్ కుమార్ మరియు నూతన కమిటీ సలహాదారులుగా బొబ్బిళ్ళ రాజేందర్, పిల్లలమర్రి చంద్రమౌళి, లోకబోయిన మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా సుంచు వెంకటేష్, పిల్లలమర్రి దామోదర్, పాశం సత్తమ్మ, మల్లేపల్లి అంజమ్మ, గుండ్ల రాజు, మారయ్య,బాలగోని బక్కయ్య దేప వెంకులు తదితరులు ఎన్నుకోబడ్డారు.

## కాంగ్రెస్ పార్టీ నేత ఆవుల యేసు తండ్రి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,జూన్13 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నేత ఆవుల యేసు తండ్రి రాములు (85) వరమువదించినారు. విషయం తెలుసుకున్నమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,20వ వార్డు కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్,అంతటి బాలరాజు,ఎండీ యేజాస్,ఎండీ ఖలీల్, చిలువేరు శ్రీశైలం, అంజయ్య,ఊడుగు వెంకటేశం,యాదయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారంలో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎరుకల వెంకటేష్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 13(నిజం చెపుతాం)

ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం కార్యక్రమం శాసనమండలిలో గురువారం నాడు జరిగింది.ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మల్లన్నతో ఎమ్మెల్సిగా ప్రమాణం చేయించారు ఇటీవల జరిగిన ఖమ్మం- నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఆయన ఘనవిజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయు జెఏసి నేతలు మందల భాస్కర్,దరువు ఎల్లన్న,దుర్గం భాస్కర్, ఆలేరు నియోజకవర్గం నాయకులు అరిగే మహిపాల్,లింగంపల్లి రవి,గుండు శేఖర్ రాజ మల్లారెడ్డి,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





రాజాపేట,జూన్13(నిజంచెపుతాం) రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మ కు చెందిన సర్వేనెంబర్ 173 లో వున్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు.భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనమా ద్వారా 1998 లో కొనుగోలు చేసినట్లు, తహసిల్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్బుక్కులు చేసుకున్నట్లు ఖాస్తు,కాబ్జా తామే ఉన్నట్లు,ధరణి ద్వారా కొత్త పాస్ బుక్కు రాలేదని,ధరణి పట్టాదార్ పాస్ బుక్ కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని,ఖాస్తు కబ్జా లో ఉన్న భూమి లోకి పాత పద్దదారులు మహమ్మద్ యాకూబ్,మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడిలను ధ్వంసం చేశారని,తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని,న్యాయం చేయాలనీ కోరుతూ పొలంలో కడిలు పగల గొట్టిన వారిపై కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

(ఎన్.ఎస్.యు.ఐ) జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 13(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజు వసూళ్లను నిరోధించి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో జగన్ మోహన్ ప్రసాద్ కు ఎన్.ఎస్.యు.ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల చదువుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పాఠ్యపుస్తకాలు, స్కూల్ స్పోర్ట్స్ డ్రెస్, టై, బెల్ట్, ఐడి కార్డులు,స్కూల్ బస్సు ట్రావెలింగ్, అడ్మిషన్ ఫీజులని ఇష్టానుసారంగా అధిక ధరలు పెట్టి వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల కుటుంబ పరిస్థితులును కూడా పూర్తి స్థాయిలో తెలుసుకోకుండా వారిని బెదిరింపులకు గురి చేసి మరీ పాత బకాయిల ఫీజులు విక్రయిస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు చట్ట విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై ప్రత్యేక నిఘా పెట్టి వసూళ్లకు పాల్పడిన పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ఎన్.ఎస్.యు.ఐ పక్షాన ప్రభుత్వ అధికారులను కోరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండి.మసూద్, అసెంబ్లీ అధ్యక్షులు బోల్లేపల్లి వినయ్,భువనగిరి మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్,పట్టణ కార్యదర్శులు ఎండి.అసద్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై దాడి కి నిరసనగా గాంధీ బొమ్మ వద్ద నిరసన




మిర్యాలగూడ టౌన్ జూన్13 (నిజంచెపుతాం):

మిర్యాలగూడ టౌన్ లో గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ,యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై సోమవారం రోజున జరిగిన దాడిని ఖండిస్తూ మిర్యాలగూడ టౌన్ ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ పై ఇలాంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు.అదేవిధంగా ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ లింగస్వామికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాంచారిపేట ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం



పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తాం

ప్రధానోపాధ్యాయులు ఎలేందర్ రెడ్డి

మోటకొండూరు: జూన్ 13(నిజం చెపుతాం)

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లితండ్రులపై ఉందని నాంచారిపేట గ్రామ ప్రభుత్వ పాటశాల ప్రధానోపాధ్యాయులు కట్ట ఏలెందర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాలకు సరిగ్గా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడంతో బడుల్లో ఉన్న అరకొర వసతుల కారణంగా ప్రభుత్వ బడులు మూతపడుతున్న పరిస్తితి రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది,అలాంటి సంఘటనే యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో జరిగింది.గ్రామానికి సమీపంలో ప్రయివేట్ పాటశాలు ఉండడంతో, అలాగే ఇంటివద్దకే బస్సు సౌకర్యాలు కల్పించి తల్లితంద్రులకు ప్రభుత్వ పాటశాల్లో ఉన్న లోపాలను వివరిస్తూ విద్యాని వ్యాపారం చేస్తూ గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రయివేట్ పాటశాలల వైపు మొగ్గు చూపేల చేశారు ప్రయివేట్ విద్యాసంస్థలు యాజమాన్య నిర్వాహకులు.దీంతో ప్రభుత్వ పాటశాలలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా తగ్గడంతో బడిని కొన్ని సంవత్సరాలు క్రింద మూసివేశారు.ఆ బడిని మళ్ళీ తెరిపించాలని ప్రధానోపాధ్యాయులు కట్ట ఎలెందర్ రెడ్డి చాలా ప్రయత్నాలు చేసారు. తల్లిదండ్రులు వద్దకు వెళ్లి ప్రభుత్వ బడులకు పిల్లలని పంపాలని కోరారు.వారు కాలం వెళ్లదీస్తూ సంవత్సరాలు గడుపుకుంటు వచ్చారు. అయితే ఈ సంవత్సరం కచ్చితంగా బడిని తెరిపించాలని ఆయన గట్టి ప్రయత్నమే చేశారు. గ్రామస్తులు,యువకులు, పెద్దలు,మహిళల సహకారంతో గ్రామంలో తల్లిదండ్రులు కలిసి మీ పిల్లల భవిష్యత్ మాది బాధ్యత, ప్రయివేట్ బడుల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి వారిని నమ్మించగలిగి ఆయన లక్ష్యాన్ని చేరుకున్నారు .దీంతో గ్రామంలోని కొంత మంది తల్లిదండ్రులు వారిపై నమ్మకంతో తమ పిల్లలను బడిలో చేర్పించారు. చాలా ఏండ్ల తరువాత ఈరోజు బడి మళ్ళీ పునః ప్రారంభం అయింది. ప్రారంభోత్సవం గ్రామ పెద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎలెందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న దాతల సహకారంతో, ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటశాలని బాగా అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందెలా కృషి చేస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాస్,ఉపాధ్యాయులు కే ఉమాశంకర్ గ్రామ పెద్దలు పైళ్ల సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ శర్మ పైళ్ళ దయాకర్ రెడ్డి,కంది వెంకట్రాంరెడ్డి,పైళ్ళ రమేష్ రెడ్డి, పైళ్ళ విట్టల్ రెడ్డి,కారోబార్ గంధ మల్ల జహంగీర్ పైళ్ల ప్రసన్నా రెడ్డి,బచ్చే శ్రీను,బచ్చె పర్వతాలు,గంధమల్ల రాం నర్సయ్య,గంగదారి రమేష్,బచ్చే వెంకటేష్,గంధమల్ల మధు,నరేష్ కర్ణాకర్,పైళ్ల జయమ్మ,కంది చంద్రకళా రెడ్డి పాల్గొన్నారు

## రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ సెలక్షన్ ట్రేయల్స్ పోటీలు



అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల మహేష్

ఆలేరు జూన్ 13 (నిజం చెపుతాం)

జాతీయ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరాఖండ్ లో జరిగే అండర్-17 నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనదలుచుకున్న ఆసక్తిగల క్రీడాకారులకు తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఓపెన్ సెలక్షన్ ట్రేయల్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9290895585 కు సంప్రదించాలని అన్నారు.

## విద్యార్థుల ఫీజు దోపిడీని అరికట్టండీ



అడ్మిషన్ ఫీజు పేరిట 3,500 రూపాయలు వసూలు చేస్తున్నారు

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ ప్రతినిధి జూన్ 13 ( నిజం చెపుతాం)మిర్యాలగూడ పట్టణంలో విద్యా వ్యాపారం జోరుగా కొనసాగుతున్నప్పటికీ కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కూడా విద్య శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడికి అదుపు లేకుండా పాఠశాలలో చేరే విద్యార్థి అడ్మిషన్ పేరిట 3,500 రూపాయలు వసూలు చేయడం మే కాక పాఠశాల ఫీజుల పేరిట లక్షల రూపాయలు దండుకుంటున్నారు అంతేకాక వారి పాఠశాలలో చదివే విద్యార్థులకు వారి పాఠశాలలలో నే టెస్ట్ బుక్స్ పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు .. కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, హరి గౌడ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం కి కృతజ్ఞతలు తెలిపిన సుశ్రుత గ్రామీణ సంఘం



శాలిగౌరారం మండలం జూన్ 13 నకిరేకల్ ( నిజం చెప్తాం ) శాలిగౌరారం :గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ టీఎంసీ దాడులు ఆపివేయాలని రాష్ట్ర అధ్యక్షులు పొనిగిటి హనుమంతరావు గారు నేటి రాజేశ్వరరావు చారి గారు శ్రీనివాసరాజు గారు తెలంగాణ గ్రామీణ వైద్యులపై దాడి గురించి గ్రామీణ వైద్యుల బాధను గౌరవనీయులు మన ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారిని కలవడం జరిగినది వారు మన బాధలను అర్థం చేసుకొని వెంటనే స్పందించి దాడులు నిలిపివేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు గౌరవనీయులు ముఖ్యమంత్రి గారికి మరియు రాష్ట్ర అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు అన్న గారికి శ్రీనివాసరాజు గారికి గారికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం శాలిగౌరారం మండలం మరియు జిల్లా కమిటీ గ్రామీణ వైద్యులు అభినందనలు తెలియజేసుకుంటున్నాము సీనియర్ గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం దునక వెంకన్న బండారం ధనుంజయ్ మాధు వెంకన్న శీలం శంకర్ అశోక్ మరియు శాలిగౌరారం మండలం గ్రామీణ వైద్య మిత్రులు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు



ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు కంప్యూటర్ల ఏర్పాటు

కాంగ్రెస్ పార్టీ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి

సంస్థాన్ నారాయణపురం జూన్ 13(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు గీటుగా ఏర్పాటు చేశారని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రారంభం రోజే స్కూల్ యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించారు. అదేవిధంగా డిజిటల్ క్లాసులు కంప్యూటర్ల ఏర్పాటు నూతనంగా మంచినీటి సరఫరాలు,నాణ్యమైన విద్యను అందించే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక వర్షపాతం ధర్మవరంలో నమోదు.. ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి



ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) డివిజన్ పరిధిలోని మండలాలలో గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షపాతంలలో ధర్మవరం 29.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు డివిజన్లోని మండలాల్లో కురిసిన వర్షపాతం వివరాలను తెలుపుతూ ధర్మవరంలో 29.4 మిల్లీమీటర్లు, బత్తలపల్లి లో 18.6, తాడిమర్రిలో 18.4, ముదిగుబ్బలో 8.6, కనగానపల్లిలో 18.6, చెన్నై కొత్తపల్లి లో 5.6, రామగిరి లో 14.8 మొత్తం వర్షపాతం 114.0 మిల్లీమీటర్లు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గోపాల్ పాల్గొన్నారు.

## యాత్రికులపై కాల్పులు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి, ఉరి తీయాలి... విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రతినిధులు.




ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) జమ్మూ కాశ్మీర్ లోని వైష్ణవ దేవి ఆలయానికి వెళుతున్న హిందూయాత్రకులపై కాల్పులకు తెగబడిన పాకిస్తాన్ ఉగ్రముకులను వెంటనే అరెస్టు చేసి ఉరితీయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని విన్నవించారు. అనంతరం వారు కాలేజీ సర్కిల్ నుండి ర్యాలీగా వస్తూ కళాజ్యోతి ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పాకిస్తాన్ ఉగ్రవాద దిష్టిబొమ్మాన్ని దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేయాలని, దేశానికి అన్ని రకాలుగా చెడును కలిగిస్తూ, చంపడమే ధ్యేయంగా ఉన్న వారందరినీ వెంటనే శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల అంజి, దూలప్ప, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోండి.. డాక్టర్ ఎస్. పద్మావతి



ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) స్థానిక పట్టణంలోని పార్థసారధి నగర్,పుట్టపర్తి రోడ్డులో గల దేవీ నర్సింగ్ హోమ్ లో ప్రతి రెండవ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ ఎస్. పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పుట్టకపోవడం అనేది చికిత్స చేయదగిన మరొక వైద్య స్థితి అని తెలిపారు. అనేకసార్లు గర్భస్రావాలు కావడం, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చక లేకపోవడం, పి సి ఓ ఎస్ సమస్యలు, ఫాలోపియన్ ట్యూబ్ పోవడం, అనేక ఐయుఐ లేదా ఐవీఎస్ వైపర్యాలు పొందడం లాంటివి జరుగుతూ ఉంటాయని తెలిపారు. వీటన్నింటికీ సరియైన వైద్య చికిత్స తో పాటు సంతాన సాఫల్య పై తగిన ఆరోగ్య వైద్య చికిత్సలను కూడా డాక్టర్ లావణ్య కూడా వివరిస్తారని తెలిపారు. కావున సంతానం లేని వారు ఇటువంటి అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించండి.. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సేల్వియా సాల్మాన్




ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించి ప్రాణాలను కాపాడాలని డిప్యూటీ డి ఎంఅండ్ హెచ్ ఓ. డాక్టర్ సేల్వియా సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 13వ తేదీ నుండి జూలై 10వ తేదీ వరకు విడతలవారీగా మెడికల్ ఆఫీసర్లకు, సిహెచ్ఓ లకు, ఏఎన్ఎం లకు క్యాన్సర్ అండ్ ఎన్సిడి- సిడి లపై అవగాహన సదస్సులు ఉంటాయని, మూడు రోజులు చొప్పున ఈ శిక్షణా కార్యక్రమం ధర్మవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉంటుందని వారు తెలిపారు. ఈ శిక్షణా తరగతులను డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో నోటికి, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారంకు వచ్చు క్యాన్సర్లపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. నోటి క్యాన్సర్ ఎలా వస్తుంది? రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్న విషయాలపై వివరణ ఇస్తూ ఉదాహరణకు పొగాకు,సిగరెట్టు, బీడీలు, గుట్కా, ఖైనీపాని, జరదా వంటి వాటికి దూరంగా ఉండటం వలన నోటి క్యాన్సర్లు నివారించ వచ్చునని తెలిపారు. అలాగే నోటిలో వాపు, తెల్లగా, ఎర్రగా వచ్చినా ..మచ్చలు ఉన్న, ముక్కు నుంచి ,నోటి నుంచి రక్తం వచ్చిన ఎడల సమీప దంత వైద్యులను వెంటనే సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బి ఎస్.కె సంబంధించిన డాక్టర్ నివేదిత, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి లత, గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ, పెథాలజిస్ట్ డాక్టర్ వైష్ణవి, దంత వైద్యులు- డాక్టర్. వివేక్ పిహెచ్సి కు సంబంధించిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణమే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది.. శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు. ..



ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) సేవాగుణమే సమాజంలో మంచి గుర్తింపు తెస్తుందని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 6 గంటలకు దాదాపు 200 మంది రోగులకు పాలు తో పాటు బ్రెడ్, బిస్కెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టపర్తి బాబా ఆశీస్సులతో, దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు రోగులకు వరం లాగా మారడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు తరఫున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆచారి, వై. వెంకటేష్, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, జనార్ధన, సాంబశివుడు లతోపాటు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ భూయాజమాన్య హక్కు చట్టం - రద్దు పై హర్షం..

ఏ ఐ ఎల్ యు. జిల్లా ఉపాధ్యక్షుడు ఇడపబత్తిని ప్రసాద్



ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) ప్రజల రాజ్యాంగ హక్కులను భంగపరిచే విధంగా గత రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమ ద్వితీయ సంతకాన్ని చేయడం పై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇడప బత్తిని ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, ఆంధ్ర ప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు కోరుతూ చేసిన ఉద్యమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ చురుకైన పాత్ర పోషించిందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో ఈ చట్టాన్ని రద్దు చేయాలని రిట్ పిటీషన్ దాఖలు చేసి న్యాయ పోరాటం కూడా చేయటం జరిగిందన్నారు. ప్రజల ఆస్తి హక్కును హరించే ఈ చట్టాన్ని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రద్దు చేసి ప్రజల ఆందోళనను తగ్గించి, వారి ఆకాంక్షను నెరవేర్చటం పై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ హర్షం వ్యక్తం చేస్తున్నది అని తెలిపారు. శాసనసభ లో కుడా ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ, బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని కోరారు.ఇటీవల కాలంలో తమ విధులను సక్రమంగా నిర్వహించుచున్న న్యాయవాదులపై అనేక భౌతిక దాడులు జరగటం బాధాకరం. ఈ దాడులను అరికట్టడానికి న్యాయవాదుల రక్షణ చట్టం ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలిపారు.కావున నూతన ప్రభుత్వం. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించవలసినదిగా వారు కోరారు.

## వై. సత్య కుమార్ కు మంత్రి పదవి అనాధ ఆశ్రమం లో అన్నదానం!



ధర్మవరం జూన్ 13 (నిజం చెపుతాం) కేవలం అనతి కాలం లోనే ధర్మవరం ప్రజల అభిమానం పొంది ఎమ్మెల్యే గా ఎంపిక కాబడి మంత్రి పదవి చేపట్టిన ధర్మవరం బీజేపీ నాయకులు మంత్రి వై. సత్య కుమార్ కు మంత్రి పదవి లభించడం పట్ల ధర్మవరం చేనేత యువనేత నీలూరి గణేష్ గురువార%శీ% హర్షం ప్రకటిస్తూ, ఆయన ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమం లో వృద్ధులకు, అనాధ లకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో కరెంట్ రవి,కొత్త పేట అది,సందా రాఘవ తదితరులు పాల్గొన్నారు.ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ కు మంత్రి పదవి వరించినందుకు ధర్మవరం చేనేత వర్గం హర్షం ప్రకటించారు.

## తిరుపతికి పాదయాత్ర చేపట్టిన కొచ్చెర్ల అబ్బూరి శ్రీకాంత్

వినుకొండ రూరల్ జూన్ 13 (నిజం చెపుతాం) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలిచిన సందర్భంగా మరియు వినుకొండ నియోజకవర్గం నుంచి జీవీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కొచ్చర్ల గ్రామం నుండి తిరుమల దేవస్థానం వరకు పాదయాత్రగా అబ్బూరి శ్రీకాంత్ మొక్కుబడి తీర్చుకొనేందుకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు మరియు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నిశంకర శ్రీనివాసరావు కొచ్చర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## సత్య కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం,జూన్ 13 నిజం చెపుతాం ధర్మవరం శాసనసభ్యులు బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ గురువారం విజయవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేగా తన గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి



ధర్మవరం జులై 13 (నిజం చెపుతాం) పట్టణంలోని మారుతీ నగర్ లో గల కంశల రామాంజనేయులు అనే చేనేత కార్మికుడు గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెళితే మృతుడు కూలి మగ్గం నేర్చుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో మాట్లాడుతుండగా ఉన్నపలంగా కుప్పకూలిపోయాడు అని, దీంతో కుటుంబ సభ్యులు భయపడి ఎంత లేపిన లేవలేదని తెలిపారు. చివరకు మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, వార్డ్ టిడిపి అధ్యక్షులు గోసాల శ్రీరాములు సూర్యనారాయణలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతునికి భార్య సురేఖ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలరని తెలిపారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు బంధుమిత్రులు కోరుతున్నారు.

## ఒకరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మరొకరు లింకా బుక్ ఆప్ రికార్డ్ ఘనసన్మానం



వినుకొండ టౌన్ జూన్ 13 (నిజం చెపుతాం) పి.వై కర్ణాటక రాష్ట్రం షికారిపుర మండలం కప్పనహల్లి గ్రామానికి చెందిన రవి 20 సంవత్సరాల పాటు ఆర్మీలో సేవలందించి రిటైర్డ్ ఉద్యోగి ఆర్మీలో చేరిన నాటినుండి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ఉద్యోగంలో చురుగ్గా ఉండేవారు. అలా తన మదిలో వచ్చిన ఆలోచనకు కార్యరూపం దాల్చేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవడంలో ఎంతో శ్రమించి పది బుల్లెట్ బైకులపై 201 మంది మనుషులను ఎక్కించి వారిని పిరమిడ్ ఆకారంలో 200 మీటర్ల దూరం ప్రయాణించే కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించారు. సాహసం గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం కల్పించారు. వినుకొండ పట్టణానికి చెందిన పరుగుల వీరుడు షేక్ అబ్దుల్లా పరుగు పోటీల్లో పాల్గొన్న ప్రతిచోట అతి సునాయాసంగా నిర్ణీత సమయంలో లక్ష్యాన్ని చేదించి మెడల్ సాధించుకొని రావటం అతనికే చెల్లింది. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి తో పాటు వివిధ దేశాల్లో పరుగు పోటీలలో పాల్గొని తన సత్తా చాటుతున్నాడు. ఇతని గురించి తెలిసి లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తన పేరును నమోదు చేశారు. ఒకరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో చోటు సంపాదిస్తే మరొకరు లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. డైరెక్ట్ సేలింగ్ కంపెనీ వారు బుధవారం గుంటూరు పట్టణంలోని హోటల్ గ్రాండ్ లో డిజిటల్ సంపూర్ణ రామాయణం పుస్తకావిష్కరణలో భాగంగా ఇరువురు క్రీడాకారులను గుర్తించి శాలువా,పూలమాల లతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షేక్ మున్నా మాట్లాడుతూ ఇరువురు క్రీడాకారులను ఒకే వేదికపై సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి క్రీడాకారుల వల్ల భారతదేశానికి, జన్మభూమికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని అన్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి ఎఐటియుసి నాయకుల విజ్ఞప్తి



వినుకొండ టౌన్ జూన్ 13(నిజం చెపుతాం) వినుకొండ శివయ్య భవన్ ఎఐటియుసి ఆఫీసులో వినుకొండ నియోజకవర్గం స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్ కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికుల వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్వీరం చేసి కార్మికులకు నెలనెల ఇవ్వాల్సినటువంటి జీతాలను ఇవ్వకుండా సంవత్సరాలు పాటు పెండింగ్లో పెట్టి రాజకీయంగా వేధిస్తూ మీరు పని చేస్తే చేయండి లేదా మానేయండి అని చెప్పి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అదేమని కార్మికులు ప్రశ్నిస్తే వారిని, ఉద్యోగాల నుంచి తీసేస్తామని, బెదిరిచ్చే వాళ్ళని, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్వచ్ఛభారత్ కార్మికుల వ్యవస్థను గతంలో కేంద్ర ప్రభుత్వం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలు సుందరంగా ఉండాలని ఎటువంటి రోగాలు రాకుండా శుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో ఏర్పాటుచేసి వారికి 680 జీవో ప్రకారం 10,000 ఇవ్వాలి అని తీర్మానం చేసి గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న టైంలో స్వచ్ఛభారత్ కార్మికులకి కేంద్రం,రాష్ట్రం బడ్జెట్తో కలిపి పది వేల రూపాయలు వీరికి వేతనాలుగా ఇచ్చేవారని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వీరికి పదివేల రూపాయలు ఇవ్వకుండా 6,000 రూపాయలు ఇచ్చి దానికి కూడా సంవత్సరాలు పాటు జీతాలు పెండింగ్లో పెట్టి స్వచ్ఛభారత కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు మారినటువంటి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించి గతంలో చంద్రబాబు ఎంత అయితే జీతాలు ఇచ్చారో అదే పద్ధతిలో ఇప్పుడు వీరికి జీతాలు ఇచ్చి వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి స్వచ్ఛభారత్ కార్మికుల్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఎఐటియుసి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఊట్ల రామారావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పెరపు మల్లికార్జున, ధూపాటి మార్కు, మల్లేశ్వరరావు, దయామని, సుందర్రావు, జకరయ్య, ఏసోబు, తదితర కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపుల సర్వే



నిజం చెప్పుతా న్యూస్ (నత్తవల్లి)తల్లాడ మండలం వెగన్న పేట గ్రామంలో ఈరోజు మిషన్ భగీరథ పైపులు సర్వే సెక్రెటరీ మరియు గుమస్తాల ద్వారా ఇంటింటి సర్వే జరుగుచున్నది ఈ యొక్క సర్వే ముఖ్యాంసారము గత ప్రభుత్వము ప్రతి ఒక్క ఇంటికి మిషన్ భగీరథ పైపులు వేసాము అని చెప్పటం జరిగినది చెప్పిన విధంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పైపులు వేయలేదు అందుచే ప్రజెంట్ గా ఇప్పుడు గ్రామ సెక్రెటరీ ద్వారా మిస్సిందా భగీరథ పైపులు ఏఏ ఇంటికి వేశారు ఏ ఇంటికి వెయ్యలేదు అనే దానిమీద ఎంక్వయిరీ చేస్తున్నారు మిషన్ భగీరథ పైపు వేయని ఇంటికి ఇప్పుడు పైపు నెల వేయాలని ప్రజలు కోరుచున్నారు.

## పిఆర్సి బకాయిలు విడుదల పట్ల గోపాల మిత్రులు హర్షం



పశుసంవర్ధక శాఖ అనుబంధంగా పశు గణాభివృద్ధి సంస్థలు లో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న గోపాల మిత్రులకు పిఆర్సి బకాయిలువిడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన గోపాల్ మిత్ర సంఘ జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు సత్తుపల్లి నియోజకవర్గ గోపాల మిత్ర సంఘ అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పశుగాణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న గోపాలమిత్రులు 1530 మందికి పెండింగ్ పిఆర్సి బకాయిలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విడుదల చేయడం పట్ల గోపాలమిత్రుల సంఘం హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గోపాలమిత్ర సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ, పెండింగ్లో ఉన్న 21 నెలల పిఆర్సి బకాయిలను విడుదల చేసింది అన్నారు మిగిలిన సమస్యల సైతం త్వరలోనే పరిష్కారం అవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మా గోపాలమిత్రుల పెండింగ్ బకాయిలకు కృషి చేసినటువంటి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య కి, గోపాలమిత్ర అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని కల్లూరు మండలం గోపాలమిత్ర అధ్యక్షులు ఎన్ కోటేశ్వరరావు, డి రవికుమార్, పి వెంకటేశ్వర్లు, ది విజయ్ కుమార్, డి కృష్ణ ప్రసాద్, ఈ హనుమంతరావు, ఏ శివకృష్ణ, ఆర్ రమేష్, ఏ నాగిరెడ్డి, కే భాస్కర్, బీ మాధవి గోపాల మిత్రులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమంలో ప్రత్యేక స్థానం పొందినకా.రాధక్కఅక్క అమర్ రహే



భద్రాచలం జూన్ 13 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాన్సర్ వ్యాధితో అమరురాలైన గోదావరిలోయ ప్రతిఘటన పోరాట యోధురాలు, సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకురాలు కా..రాధక్క అక్కినేని నిర్మల సంతాప సభలు జూన్-12 నుండి 20 వరకు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఇల్లందు పట్టణంలో కా.రాధక్క చిత్రపటనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా నాయక్ మాట్లాడుతూ కా.రాధక్క కమ్యూనిస్టు వాతావరణం కలిగిన కుటుంబంలో పుట్టి పెరిగి విద్యార్థి దశలోనే ఉద్యమ జీవితం ప్రారంభించి కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన మితవాద, రివిజనిస్టు ధోరణులను వ్యతిరేకిస్తూ సిపిఐ (ఎం-ఎల్) విప్లవ రాజకీయాల వైపు నిలిచి అజ్ఞాత జీవితాన్ని గడుపుతూ గోదావరి లోయ ప్రాంతంలో ప్రతిఘటన ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిందని ఈ తరుణంలో ఎందరికో స్ఫూర్తిదాయకంగా కా...రాధక్క నిలిచిందని, రాజ్యానికి కూడా ఒక టార్గెట్గా మిగిలిందని కా.రాధక్కకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల, ఇల్లందు ప్రాంతాలతో ఎంతో ఉద్యమ అనుబంధం ఉందని ఈ ప్రాంతాలను పోరాట కేంద్రాలుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించింది అని ఆ పోరాటలను నేటికీ ఈ ప్రాంత పల్లెలు మరువలేదని అంతటి ప్రజాదారణ కలిగిన కా.రాధక్క అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బి రాంసింగ్, జిల్లా నాయకుడు బి ఎం కాంతారావు, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భారత్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన లకావత్ గిరిబాబు



భద్రాచలం జూన్ 13 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు ఆయన వెంట దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సాయిల నాగేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, తాళ్లూరి నవీన్ చౌదరి, ఇల్లంగి తిరపతి, ఇంజమ్ ప్రభాకర్, దుద్దుకూరి అశోక్, సుధాకర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మంచి భవిష్యత్తు

**- విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**
**- విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి.**
**- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13,( నిజం న్యూస్)విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్లో ఉన్నతంగా రాణించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ సందర్భంగా మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి గతంలో కంటే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో గతంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆగ్లంలో భోదన, కంప్యూటర్ శిక్షణ,మరుగుదొడ్లు నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం మొదలైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు,

**విద్యతోనే మంచి భవిష్యత్...**

విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు,మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్ కంటే.. ప్రభుత్వ స్కూల్స్ బేష్





జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, మరియు ప్రగతి నగర్ లోని ప్రైమరీ స్కూల్ రామంతాపూర్ లో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రధానోపాధ్యాయులు లత తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్య సంబంధిత కోర్సులో డిగ్రీ పీజీ పూర్తి చేసిన నిష్ణాతులైన అనుభవం గల ఉపాధ్యాయు లు బోధిస్తారని అదే ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధిస్తూ వేలకు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా రాన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13,(నిజం న్యూస్) వచ్చే బక్రీద్ పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ మైనారిటీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మైనారిటీ కబరస్థాన అధ్యక్షులు అబ్బు బాయ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. నమాజ్ కొరకై లైట్స్, స్మశాన వాటిక పరిసర ప్రాంతం శుభ్రపరిచే విధంగా చూడాలని కోరారు,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా చిల్కానగర్ డివిజన్ మైనారిటీ కబ్రస్థాన్లో బక్రీద్ పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ మైనారిటీ నాయకులు మహమూద్, మహమ్మద్ మొదలగువారు పాల్గొన్నారు,

## గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోండి

**- ఎ.ఈ శ్రీనివాస్.**

కల్వకుర్తి జూన్ 13 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- గృహజ్యోతి పథకానికి అర్హత ఉన్నవారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి ఎ.ఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో గృహజ్యోతి పథకానికి సంబంధించి అనేకమంది లబ్ధిదారులకు జీరో బిల్లులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. కొంతమందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికీ వారికి జీరో బిల్లులు రాలేదని, అలాంటివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మునిసిపాలిటీకి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ ఏరియా కు చెందిన ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు తో పాటు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కల్వకుర్తి మండలంలో గృహ జ్యోతి పథకాన్ని అమలు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఎంపీకి శ్రీ వారి లడ్డు సమర్పించిన కోఆర్డినేటర్



నారాయణఖేడ్ నిజంపేట్ ప్రతినిధి జూన్ 13 (నిజం చెపుతాం ) సంగారెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ను ఖేడ్ లో కాంగ్రెస్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు ఈ మేరకు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఎంపీకి అందజేచారు అనంతరం శాలువతో సన్మానించారు బారి మెజార్టీతో ఎంపీగా గెలవడం పట్ల తిరుమలలో మొక్కు చెల్లించుకున్నానని నందు తెలిపారు.

## పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, (నిజం చెబుతాం):-ధర్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అదనపు పాఠశాల గదులు, డైనింగ్ హాల్ ను ప్రారంభించారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారిక, తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన యం యల్ ఏ మట్టా రాగామయి



పెనుబల్లి జూన్ 13 (నిజం న్యూస్ ) పెనుబల్లి మండలం లోని లంకపల్లి, వి యం బంజర్ జిల్లా పరిషత్టేకులపల్లి లోని మోడల్ స్కూల్ పాఠశాల లో ప్రొ" జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు గురువారం పంపిణి చేశారు యం యల్ ఏ మాట్లాడుతూ గత పాలకులు విద్యార్థులకు పుస్తకాలు పాఠశాలలు ప్రారంభించిన చాలారోజులకు పంపిణి చేశారని రేవంత్ రెడ్డి సియం పాలనలో పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలు, దుస్తులు పంపిణి చేసిన ఘనత సియం రేవంత్ రెడ్డి కే దక్కింది అన్నారు. అనంతరం వియం బంజర లోని చెరువు వివాదం పై అధికారులతో చెరువు ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుకున్నారు. పూర్తి వివరాలు అందించాలని నీటిపారుదల, రెవిన్యూ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మట్టా దయానంద్,జడ్ పి టి సి చెక్కిలాల మోహనరావు,తాహసీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, యం ఇ ఓ,యం పి టి సి వంగా ఝాన్సీ,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థి,విద్యార్థిని తల్లి తండ్రులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు,సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు అభిమానులు పాల్గొన్నారు..

## పిడుగుపాటుకు గృహోపకరణాలు

**- ధ్వంసం నెర్రలు వారిన గోడలు**



బోనకల్ జూన్ 13. నిజం చెపుతా%శీ% బోనకల్ మండల పరిధిలో కురిసిన వర్షానికి చిన్న బీరవల్లి గ్రామ పంచాయితీ నందు గల వేమా వేదమని గృహం నందు ఈరోజు కురిసిన అకాల భారీ పిడుగుల వర్షానికి పిడుగు పడింది ఈ పిడుగుపాటు వలన గృహం లో ఉన్న విద్యుత్ పరికరాలన్నీ టీవీ, ఫ్రిజ్, ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయినాయి అంతేకాకుండా ఇంటి గోడకు నేర్రలు వారాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా లక్ష రూపాయలు నష్టం జరిగినట్లు తెలిపారు

## పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి




బోనకల్, జూన్ 13 : నిజం చెపుతా%శీ%) పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన చిట్టి మోదు విష్ణు(42) గురువారం సాయంత్రం వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లాడు. విష్ణు తాటి చెట్టు ఎక్కుతుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో వచ్చిన భారీ వర్షానికి తాటి చెట్టు పై పిడుగు పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విష్ణు మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. విష్ణు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు విష్ణు కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## చేపూర్ దత్త సాయి ఆలయంలో పూజలు, అభిషేకాలు అన్నదానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, (నిజం చెబుతాం):-ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామ శివారులోని దత్త సాయి ఆలయంలో భక్తులు దత్త సాయినాథుల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలోని వివిధ ఆలయంల్ను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గురువారం చేపూర్ దత్త సాయి ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

## రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, (నిజం చెబుతాం):-నిజామాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన సందర్భంగా నిజామాబాద్ లోని న్యాయవాదబార్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సన్మానం చేశారు.

# ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలి - మంత్రి సీతక్క





ఏటూరునాగారం (ములుగు) జూన్ 13 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.వర్షాకాలంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి.మంచి నీరు కలుషితం కాకుండా చూడాలి.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి.వ్యాధుల నియంత్రణకుముందు జాగ్రత్తలు తీసుకోవాలి.అధికారులు అప్రమత్తంగా ఉండాలి.ములుగు జిల్లా లో భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలను,రూపొందించాలని పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్, ఐటిడిఏ పీ. ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్పి ఏటూరు నాగారం మహేష్ బి గితే,డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కూలంకశంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలం లో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించడానికి అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. వర్షకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో జిల్లా లో ముంపునకు గురై ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, ఎన్నికల నేపథ్యం లో మూడు నెలల సమయం వృధాగా పోయిందని, వర్షాకాల సందర్భం గా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరదలు సంభవించే క్రమం లో ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒక మార్గం గుండా బయటకువెళ్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వరద నీటిని దారి మళ్ళించే విధంగా సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆయా విభాగాల ఉన్నతాధికారుల తో సంప్రదించాలని అన్నారు. జిల్లాలో వరదల నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడాని కృషి చేస్తానని మంత్రి తెలిపారు.ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సిద్ధం చేసే ప్రణాళికలు,అంచనా పనులు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఉండాలని అన్నారు.వర్షాకాలం లో త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు జాగ్రత్త తీసుకోవాలన్నారు.వైద్యాధికారులు వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారంలో అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులుజరుగుతున్నాయని దృష్టికి వచ్చాయని పనులు వెంటనే పూర్తి చేయాలని లేకుంటే కాంట్రాక్టర్ లను తొలగించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యం లో గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ,ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు.రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వరద ముంపునకు గురికాకుండా ఏలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతం లో 2023 సం.లో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్, నేషనల్ హై వే, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ అధికారులు,9 మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గార్ల ప్రాంతములో పెద్ద ఎత్తున గంజాయి పట్టివేత






గార్ల, జూన్ 13, నిజం న్యూస్:- మండల కేంద్రమైన గార్ల రైల్వే స్టేషన్ సమీప ప్రాంతాల్లో గుర్తుతెలియని వేరే రాష్ట్రానికి చెందిన ఒక అమ్మాయి వద్ద సుమారు మూడు బ్యాగుల సూట్ కేసులు ఉండగా గార్ల పోలీసులు జూన్ నెల బుధవారం నాడు, గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న సందర్భంగా అనుమానం వచ్చి విచారించగా అట్టి మూడు సూటు కేసులలో సుమారు 59 కేజీల వరకు గంజాయి ఉన్నట్లు పోలీసులు తెలిపినారు. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి గార్ల మండల పరిసర ప్రాంతాలలో దొరకడం ఇదే ప్రథమం అని గార్ల బయ్యారం సిఐ రవికుమార్ గురువారం నాడు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి విషయాలను తెలిపారు. అట్టి ఆడ వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లిల్లీ మాలిక్,(27) తండ్రి గుర్జి మాలిక్, ఆదివాసికి చెందిన ఈమె కూలి పని చేసుకునే రాకేష్ పంక గ్రామానికి చెందిన గాజుపడి జిల్లా ఒరిస్సా రాష్ట్రం అని విచారణలో తేలిందని రెండు ఎరుపు రంగు ఒక పైలెట్ రంగు చెందిన ట్రాలీ బ్యాగులు మరియు సెల్ ఫోన్స్ 4, ఒక ఫోల్డర్ బ్యాగు, స్వాధీనం చేర్చుకున్నట్లు సిఐ బి, రవి తెలిపారు. ప్రభుత్వం మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున నిఘా ఉంటున్న సందర్భంలో జూన్ 12 బుధవారం రోజున గార్ల పరిసర ప్రాంతాలలో దొరకడం ప్రజలందరూ చర్చనీయాసంగా మాట్లాడుకుంటున్నారు. ఇంకా విచారణలో పూర్తి విషయాన్ని దర్యాప్తులో తెలుస్తుందని కేసు పెద్ద ఎత్తున పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ సంబంధిత అధికారులు తెలిపారు. ఈ విషయంలో పట్టుకోవడంలో అనేక ప్రయత్నాలు చేసిన ఎస్ఐ జీనత్ కుమార్ ను మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రామనాథ్ సుధీర్ కేకన్ అడిషనల్ ఏ ఎస్ పి చెన్నయ్య, డిఎస్పి ఎం తిరుపతిరావు అభినందనలు తెలిపారు. పాల్గొన్న సిబ్బంది ఏఎస్ఐ రవీందర్ మహమ్మద్ సిరాజ్ పుష్ప మంగీలాల్ సతీష్ తదితరులు ఈ పట్టివేత కార్యక్రమంలో ఉన్నారు.

# కబ్జాలకు పాల్పడుతున్న వారిలో అధికంగా ప్రభుత్వ ఉద్యోగులే?

- **కనుమరుగవుతున్న చెరువులు కుంటలు.**
- **చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం**

ఏటూరు నాగారం జూన్ 13 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్ నాగారం పరిధిలోని ఏరియాలోకి అక్రమ వలసలు పెరిగి రోజురోజుకు అవి అధికమై, ఇక్కడి ప్రజల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారై భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలలో ఒక్కపుడు కుంటలు.చెరువులు.ఉండేవి అని విద్యార్థులు పాఠ్య పుస్తకాలలో మరియు. మ్యూజియంలలో చూసే పరిస్థితులు రానున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు. ఆయకట్టు రైతులు. పలు ప్రజా సంఘాల నాయకులు. వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోకి యదేచ్ఛగా, స్వేచ్ఛగా ఏజెన్సీలోకి అక్రమంగా వలస వచ్చిన వారు చొరబడి అమాయకుల భూములను కొనుగోలు చేస్తూ, లాక్కుంటూ, కబ్జాలు చేస్తూ మొత్తం గ్రామీణ ప్రాంతాలలో కబ్జా చేసే పరిస్థితికి వచ్చారూ, ఈ పరిస్థితికి కారణం అధికారుల యొక్క తీవ్రమైన నిర్లక్ష్యం, ప్రభుత్వాల ఉదాసీనతే కారణమని ప్రజలు ఆరోపిస్తునారు.. షెడ్యూల్ ఏరియాను పరిపాలించాల్సిన, గిరిజనుల బ్రతుకులు వారి చట్టాలు, హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర గవర్నర్ కనీసం గ్రామీణ ప్రాంతాలలో ఏం జరుగుతున్నది అని అదికారులు ఆరా తీయకపోవడం, సమీక్ష జరుపకపోవడం, సందర్శించకపోవడం అత్యంత బాధ కలిగిస్తున్నదని పలువురి ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో కుంటలు చెరువులు , కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తక్షణమే ర వలసలను కట్టడి చేయించి వారు కబ్జా చేసిన చెరువు శిఖం భూములను కుంటలను స్వాధీనం చేసుకొని తిరిగి వాటిని పునర్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగకుండా కొంతమంది సంఘాల ముసుగులో మాఫియాగా ఏర్పడి అభివృద్ధికి అడ్డుపడుతూ భూకబ్జాలు దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారని పలువు అవేదన వ్యక్తం చేస్తున్నారు..అభివృద్ధి చేయడానికి, చట్టాలను, హక్కులను, స్వేచ్ఛను,సాంస్కృతి సాంప్రదాయాలను, అస్తిత్వాన్ని ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారూ ప్రభుత్వ భూములు. కుంటలు. చెరువులు. కబ్జాలకు పాల్పడుతున్న వారు వలసవాదులు. పలు శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారే అధికంగా ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి అట్టి భూములను స్వాధీనం చేసుకోవడం లేదని, సంఘాల ముసుగులలో భూ కబ్జాలకు పాల్పడి. వలసలను ప్రోత్సహిస్తూ విలువైన ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఆకుల వారి ఘనపురం రెవెన్యూ భూమి సర్వే నెంబర్: 209 లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇళ్లను అక్రమంగా నిర్మించారూ కుంటలు చెరువులు శిఖం భూమిని పంచనామ చేసి ఖాళీ చేపించి ప్రభుత్వానికి స్వాధీన పరచాలినీ ప్రజలు కోరుతున్నారు.ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు తీవ్ర ఉదాసీనతతో నిర్లక్ష్యంతో చోద్యం చూస్తున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయంలో స్థానిక మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ స్పందించి కబ్జాకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులు కబ్జాదారులపై తక్షణమే అట్టి భూమిలో నుండి ఖాళీ చేయించి కుంటలు చెరువులు శిఖం భూములను కాపాడాలని పలువురుగ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం పనిచేస్తున్నారు. అన్నారు. భూకబ్జాదారులకు నామమాత్రంగా నోటీసులు అందజేసి. చేతులు దులుపుకుంటున్నారని. భూకబ్జా దారుల నుండి ముడుపులు తీసుకుంటూ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన ఐఎన్టియుసి

**- సింగరేణి వ్యాప్తంగా... కార్మికుల్లో సంబరాలు**





రామగుండం జూన్ 13, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి సింగరేణి వ్యాప్తంగా,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 35-40 వయోపరిమితి పెంపు డిమాండ్ ను పోరాడి సాధించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ని సన్మానుంచిన యూనియన్ నాయకులు.సింగరేణి వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వేల మంది కార్మికుల పిల్లలు వేచి చూస్తున్న వాళ్లకు ఎట్టకేలకు ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ కృషి మరియు కొత్తగా ఎర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం తో... శుభవార్త వినిపించిందని, 35-40 వయో పరిమితి పెంపు సమస్యను అనేక సార్లు యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి సమస్య తీరేలా చూసిన ఘనత జనక్ ప్రసాద్ గారిది. దీని వల్ల వేలాది మంది కార్మికుల పిల్లలు లబ్ది పొందే అవకాశముందని కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే నాయకుడు జనక్ ప్రసాద్ .అలాగే మిగతా డిమాండ్లను కూడా పోరాడి సాధిస్తారని యూనియన్ నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ , ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం , మందమర్రి వైస్ ప్రెసిడెంట్ భూమయ్య , సెంట్రల్ నాయకులు పోచయ్య , లక్ష్మణ్ , సూర్య నారాయణ , మంద రమేష్ , లాగిషెట్టి ఆంజనేయులు , ఓదెలు , వెంకటేశ్వర్లు తదితులున్నారు.

# గుడుంబా స్థావారాలపై విరుచుకుపడ్డ పోలీసులు

- **మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై పోలీసుల దాడులు**
- **1,60,800 /- విలువ గల నాటు సారాస్వధినం,గుడుంబా బట్టీలు ధ్వంసం,11,10,000/- విలువ గల పానకం ధ్వంసం,**






మహబూబాబాద్ బ్యూరో జూన్ 13 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్థావారాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 42 కేసులు నమోదు చేయడం జరిగింది.అలాగే 1,60,800 రూపాయల విలువ చేసే 402 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 11,10,000 రూపాయల విలువ చేసే 11100 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 142 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ..... మహబూబాబాద్ జిల్లా పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 42 కేసులు నమోదు చేసి, 402 లీటర్ల నాటు సారా, 11100 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గుడుంబా స్థావరాలకు చోటు లేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పటిక బెల్లం అక్రమ రవాణా పైన ద్రుష్టి పెట్టాలని అన్నారు.గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని అన్ని గ్రామంలో ప్రజలకు తయారీదారులకు అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ రైడ్స్ లో పాల్గొన్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు.

## గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**




కురవి,నిజంచెపుతాం,జూన్,13: ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యాలయం కొరవిలో జరిగిన గుడిసె వాసుల సమావేశంలో పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా,ఇండ్లు మంజూరీ చేయక తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల తిర్లాపురం శివారులోని అసైన్డ్ భూమిని గుర్తించి సంవత్సరం క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలచే గుడిసెలను వేయించడం జరిగిందని ఇట్టి భూమిలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి,ప్రభుత్వ పట్టాలు ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు.సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,పోగుల శ్రీనివాస్ గౌడ్,కురియాలవీరన్న,సత్యనారాయణ,పద్మావతి,నాగమణి,మల్లమ్మ,,రుక్మిణి,రజిత,మంగమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను కోల్పోయి అనాధగా మారిన మానసకు 20వేల ఎన్ఆర్ఐ ఆర్థికసహాయం



కురవి,నిజంచెపుతాం,జూన్,13: మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో అమ్మను కోల్పోయి అనాధగా మారిన "మానస" పరిస్థితిని వాట్సాప్ గ్రూప్ లో చూసి చలించిపోయిన ఎన్ఆర్ఐ కోల శ్రీనివాస్ గౌడ్ కోల శ్రీనివాస్ గౌడ్ నర్సంపేట వాస్తవ్యులు,ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా స్థిరపడ్డారు.తన బాల్యమిత్రుడు, ఆత్మీయుడు అయిన కురవి గ్రామపంచాయతీ ఈఓ దివాకర్ ద్వారా రూ.20వేల ఆర్థికసహాయాన్ని పంపించిన శ్రీనివాస్ గౌడ్ కురవిలో మానస ఇంటికి స్వయంగా వెళ్ళిన తహశీల్దార్ సునీల్ రెడ్డి,యంపిడిఓ వీరబాబు,యంపిఓ విజయలక్ష్మి,కురవి ఈఓ దివాకర్ మానసను ఆత్మీయంగా పలకరించి,ప్రేమగా మాట్లాడుతూ ధైర్యం చెప్పిన అధికారులు.,అమెరికాలో స్థిరపడ్డ నర్సంపేట వాసి కోల శ్రీనివాస్ గౌడ్ పంపించిన రూ.20వేలను మానసకు అందజేసిన కురవి తహశీల్దార్ సునీల్ రెడ్డి,యంపిడిఓ వీరబాబు, యంపిఓ విజయలక్ష్మి,కురవి గ్రామపంచాయతీ ఈఓ దివాకర్ అల్లంతదూరాన అమెరికాలో ఉన్న మానవత్వంతో స్పందించిన మంచిమనిషి కోల శ్రీనివాస్ గౌడ్ కు చేతులు జోడించి కృతజ్ఞతలు తెల్పిన మానస..,శ్రీనివాస్ గౌడ్ చేసిన సహాయాన్ని అభినందించిన అధికారులు ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, కురవి గ్రామస్తులు దడిగల నర్సయ్య, గంగరబోయిన రఘు,రాయల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్,13 (నిజం చెపుతాం).మహబూబాబాద్ జిల్లా లో ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు డెలివరీ బాయ్స్ గా పని చేయుటకు 10వ తరగతి ఆపైన విద్యార్హత కలిగి ఉండి 18 సంవత్సరాలు పైబడిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 14. 06. 2024న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని రెండవ అంతస్థులో ఉన్న జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆర్. డి.ఎన్.వి రామకృష్ణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్ఆర్ మేనేజర్ బి. జ్ఞాన కీర్త్ ఫోన్ నెంబర్ 8374054911 లో సంప్రదించి వివరాలు పొందగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి ఆలయ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులకే ఇవ్వాలి

**- ఆలయ మాజీ చైర్మన్ పరమానందం.**



గండిపేట్, జూన్ 13 (నిజం చెప్తుతాం): గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి ఆలయ చైర్మన్ పదవిని పార్టీ సీనియర్ నాయకులకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ మాజీ చైర్మన్ పరమానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి, పార్టీ జెండా మోసిన అసలైన కార్యకర్తకె పదవులు గ్యారెంటీగా వస్తాయని, ఇప్పుడు వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఎలా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా పార్టీలో సేవ చేసిన వారికి గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి ఆలయ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి న్యాయం చేయాలని ఆయన గుర్తు చేశారు. అయితే నిన్న మొన్న వచ్చిన వారికి పదవులు ఇస్తే ఊరుకునేది లేదని అవసరమనుకుంటే ఎందాకైనా పోరాడుతామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈనెల 17న జరిగే సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యులు కచ్చితంగా హాజరు కావాలి

**- డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారి చేతుల మీదుగా ఐడి కార్డ్స్ మరియు సర్క్యులర్లను ఇవ్వబడును**





సంగారెడ్డి జూన్ 13(నిజం చెప్తుతాం)టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు.తెలంగాణలోని తెలంగాణ యూత్,జర్నలిస్ట్,ఫెడరేషన్,యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం సాగించి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లవేళలా ముందుంటుందని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారు అన్నారు.బుధవారం హైదరాబాదులో ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ సమస్యలను జర్నలిస్టులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలలు పరిష్కారం జరగడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.జర్నలిజం ఎంతో విలువైనదని ఇందులో సమయం,సందర్భం అని లేకుండా 24 గంటలు సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని ఆయన అన్నారు.ఈనెల 17న హైదరాబాదులోనీ టి.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ శ్రీ పీ.వీ ప్రభాకర్ రావు సార్ గారి కార్యాలయం చిరునామా ఇంటి నెంబర్: 8-2-467/4/ఏ/2/1 రోడ్డు నెంబర్ 05 హౌస్. హేమ సాయి అపార్ట్మెంట్స్. బంజారాహిల్స్ హైదరాబాద్ (ఈ చిరునామాకు సంబంధించిన గూగుల్ లొకేషన్ పిన్ ఈనెల 15న మన యూనియన్ ప్రతి గ్రూపుల్లో షేర్ చేయబడుతుంది) లో నిర్వహించే టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. సమావేశం అనంతరం భోజన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విద్యాధికారులు ఇచ్చిన సర్క్యులర్లను, ఐడి కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ప్రధానంగా చర్చలు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు గారు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.కనుక యూనియన్ లోని ప్రతి జర్నలిస్టు కచ్చితంగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## నర్సరీలను సంరక్షించాలి

**- ఎంపీడీవో శైలజ రెడ్డి.**



మహేశ్వరం, జూన్ 13 నిజం, న్యూస్ ప్రతినిధి: నర్సరీలను సంరక్షించి కాపాడే బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. గురువారం గట్టుపల్లి, అకాన్ పల్లి గ్రామాలలో సిసి రోడ్లు, నర్సరీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీలలో ఉన్న మొక్కలను సంరక్షించి గ్రామాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వో పరిమళ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూడా మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల జూన్ 13 (నిజం చెప్తుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**- ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్**





జిన్నారం జూన్ 13 (నిజం చెప్తుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఎంపీటీసీ లావణ్య నరేష్ స్థానిక నాయకులతో కలిసి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.. జిన్నారం స్థానిక ఎంపిటిసి లావణ్య నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం వెనక్కి పోకుండా మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఈ సంవత్సరం అందుబాటులోకి వచ్చాయని జిన్నారం ఎంపీటీసీ తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నాణ్యతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. నేటి తరంలో డిజిటల్ టెక్నాలజీ రూపంలో ప్రభుత్వ పాఠశాలలో రావడం చాలా సంతోషకరమని ఇలాంటి టెక్నాలజీ పరికరాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రైవేట్ పాఠశాలలో నాణ్యతమైన విద్య అందించడం సాధ్యం కాదని లక్షల ఫీజులతో ప్రైవేట్ పాఠశాలలతో సతమతమవుతున్న ఈ రోజుల్లో నూతన హంగులతో అధనాపిక టెక్నాలజీతో సైన్స్ ల్యాబ్ మెటీరియల్ తో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించడం సంతోషకరమని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులను వేడుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే దేశంలో ఉన్న ఐఏఎస్ ఐపీఎస్లు అలా అనేకమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని విద్యావంతులు అధికారులు రాజకీయ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం కోట్ల రూపాయలు చర్చించి ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధితోపాటు అనేక టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొస్తున్నారని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య, నరేష్ జిన్నారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరయ్య, కోటేష్ గౌడ్ ,పల్నాటి భాస్కర్ ,ప్రదీప్ గౌడ్, ఎర్రవల్లి ప్రవీణ్ గోకర్ వెంకటేష్ ,బాల్ రెడ్డి, మేదరి కృష్ణ తౌర్రి యాదగిరి, విష్ణు మూర్తి, పుట్టి సురేష్ ,పుట్టి మహేష్ ,అశోక్ యాదవ్, నాగారం యాదగిరి ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు

## గీత కార్మికులను ఆదుకోవాలి

**- నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్**



మాడ్గుల జూన్ 13 (నిజం చెప్తుతాం): మాడ్గుల మండలంలోని అందుగుల,గిరి కొత్తపల్లి, నర్సంపల్లి గ్రామాల పరిధిలో కల్లు గీతకు వచ్చిన ఈత చెట్లు వేసవికాలంలో అగ్నికి 50 ఎకరాల పరిధిలో తగలబడడంతో కల్లు గీతపై ఆధారపడి ఉపాధి కోల్పోయారని నర్సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ హనుమ నాయకు రాథోడ్ అన్నారు. గురువారం నాడు ఆయన గిరికొత్తపల్లి గీత కార్మికులతో మాట్లాడారు. ఈత చెట్ల వనాన్ని నిప్పు పెట్టి కొందరు కావాలనే తగలబెట్టి ప్రమాదవశాత్తు జరిగినట్లు అందర్నీ నమ్మిస్తున్నారని గీత వృత్తిపై ఆధారపడ్డ తమ కుటుంబాలు వీధిన పడ్డాయని గీత కార్మికులు హనుమ నాయక్ రాథోడ్ కు చెప్పారు. మూడు గ్రామాల పరిధిలోని రైతుల పొలాలలో ఈత చెట్లు తగలబడి రోడ్డున పడ్డారని వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎక్సైజ్ సీఐ భధ్యా నాయక్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లగా అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు అందిస్తానని చెప్పినట్లు హనుమానాయక్ రాథోడ్ అన్నారు. మూడు గ్రామాల పరిధిలో గీత కార్మికులకు జరిగిన నష్టాన్ని పూడ్చడంతో పాటు వారిని ప్రభుత్వ పరంగా ఎక్స్రేసియా చెల్లించేందుకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని హనుమ నాయక్ రాథోడ్ డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్ ఎండి సలీం





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 13 (నిజం చెప్తుతాం) బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఏడోవార్డ్ పరిధిలోని అశోక్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం ఏకరూప దుస్తులు, మరియు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణికరెడ్డి గారి కృషితో 5 లక్షల రూపాయలతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు ప్రవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించకుండా,నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదివించి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి,ఉపాధ్యాయురాలు మౌనిక, వార్డ్ ఆఫీసర్ మహమ్మద్ ఖుద్దూస్, అంగన్వాడి టీచర్ శివ లీల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## బంగారు పథకాలు సాధించిన చిన్నారులను అభినందించిన ఎంపీపీ వైయస్సార్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 13,( నిజం న్యూస్ ) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బిజెపి ఎస్టి రాష్ట్ర నాయకురాలు భుక్యా తిరుమల కూతుర్లు గోవాలో జరిగినటువంటి నేషనల్ ఎయిర్‌గన్ పిస్టల్ ఛాంపియన్‌షిప్ లో అండర్ 14 రైఫిల్(పీసీపీ ) లో "సోనాలిసా భుక్యా",అండర్ 12 పిస్టల్(పిసిపి)లో "మోనాలిసా భుక్యా" ఇద్దరూ బంగారు పతకం బంగారు పతకం సాధించిన సందర్భంగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి గెలుపొందిన బంగారు పథకాలను మెడలో వేసి వారు ఆమోద పత్రాలను వారి చేతుల మీదుగా అందజేశారు.

## మండలంలోని ప్రతి సమస్యలు తీర్చి మండల అభివృద్ధికి కృషి చేస్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13,( నిజం న్యూస్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ గ్రామంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో పలు సమస్యలు పరిష్కరించడానికి గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యలను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల దగ్గర ప్రమాదం పొంచి ఉన్నదని సొంత నిధులతో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తామని. గ్రామాలలో త్రాగునీరు సాగునీరు, డ్రైనేజీ, కోతుల కుక్కల బెడద, రోడ్డు మరమ్మత్తులు సమస్యలు తీర్చి మండల అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్ రెడ్డి గ్రామ కార్యదర్శి శశి కుమార్, గ్రామ పెద్దలు గ్రామ యువత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- మండల విద్యాధికారి సర్దార్ నాయక్..**



మాడ్గుల జూన్ 13 (నిజం చెప్తుతాం):మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి సర్దార్ నాయక్ హెచ్చరించారు. మండలంలోని దొడ్లహడ్,అప్పారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా గురువారం ఉదయం ప్రార్థన సమయానికి ఆయన తనిఖీ చేశారు.దొడ్లహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కొంతమంది ప్రార్థన సమయానికి హాజరవకపోవడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని మండల అభివృద్ధి అధికారి పద్మావతితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వంట నిర్వాహకులకు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారికి సూచించారు.

## లతా రాజ ఫౌండేషన్ చైర్మన్ కేకే రాజా కు ఘన సన్మానం



మహేశ్వరం, జూన్ 13 నిజం, న్యూస్ ప్రతినిధి:ఈనెల 9 న సంగారెడ్డిలో ఎల్ ఎన్ కన్వెన్షన్ లో దిక్కులేని అనాధ మృతదేహాలను వెలికి తీసి సేవ చేసినటువంటి సంస్థలకు మరియు ఇతర సంస్థలకు చేయూతని స్తున్న లతా రాజా ఫౌండేషన్ గారు ఈసారి సంగారెడ్డి ఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్లో నేషనల్ సేవ ధార్మిక అవార్డులు లతా రాజా ఫౌండేషన్ తరపున ఆయన అందుకున్నారు. ఆ యొక్క కార్యక్రమాలు చాలా అద్భుతంగా చేసినారని జాతీయ రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈరోజు బషీర్బాగ్ లోని కేకే రాజా గారిని వారి ఆఫీసులో కలిసి శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులు చిన్నారుల పాలిట యమపాషాలు

**- రాష్ట్ర సోషలిస్టు విద్యార్థి సంఘం కార్యదర్శి ఏర్పుల శివలింగం..**



మాడ్గుల జూన్ 13 (నిజం చెప్తుతాం): మాడ్గుల మండలంలోని ప్రవేట్ పాఠశాలలలో ఫిట్నెస్ లేని బస్సులు నడిపి విద్యార్థుల ప్రాణాల మీదకి తెస్తున్నారని సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల శివలింగం అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మండలంలోని ప్రతి ప్రవేట్ పాఠశాలలో నడుపుతున్న బస్సులను జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, వెహికల్ ఇన్ స్పెక్టర్ దగ్గరుండి బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ లను పరిశీలించి సరైన నిబంధనలు పాటించని పాఠశాల లపై చట్టపరమైన చర్యలు తీసుకొని,పాఠశాలల అనుమతులను రద్దు చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు



చేవెళ్ల, జూన్13 (నిజం న్యూస్) : రాష్ట్రంలో ప్రజలకు ఏర్పడుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఇంటింటికీ తాగునీరందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ పరిధిలోని చిట్టంపల్లి గేట్ సమీపంలో రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి రెండు రోజుల నుంచి నీరంతా వృథాగా పారుతున్నది. అయినప్పటికీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని వాహనదారులు, సమీప గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు. ఇక్కడ ఒక్క చోటనే కాదు అక్కడక్కడ ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని పసికందుని చంపిన ప్రియుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, (నిజం చెబుతాం):-నూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో అక్రమ సంబంధానికి పసిపాప బలైపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాతాపూర్ గ్రామానికి చెందిన నవ్యశ్రీ కి అదే మండలం గుండారం గ్రామానికి చెందిన కటకట లక్ష్మణ్ తో ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. నవ్య శ్రీ అక్రమ సంబంధం పెట్టుకున్న అరవింద్ రెడ్డి ఈనెల 11న నిద్రిస్తున్న పాపను కిరాతకంగా దాడి చేసి చంపాడు.

## రక్తదాన సేవా తత్పరుడు కుమార్

**- ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామజిక సేవ లతో ఆదర్శంగా నిలుస్తూ 49 సార్లు రక్త దానం చేసి 6000 మంది ప్రత్యేకంగా పరోక్షంగా ప్రాణాలను కాపాడిన రక్త దాత గాలిపెల్లి కుమార్.**



ఇల్లంతకుంట జూన్ 13(నిజం చెపుతాం)కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలి పెల్లి అంజమ్మ దుర్గయ్య ఏకైక కుమారుడు గాలి పెల్లి కుమార్ ప్రాప్తించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న పెద్ద మాటలను పెద్దల మాటలను కుమార్ అక్షర సత్యం చేసిన గాలి పెల్లిక అభినందనీయుడు ఆదర్శప్రాయుడు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నాడు గాలి పెల్లి కుమార్ ప్రాణపాస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అనేకమందికి రక్తదానం చేస్తూ చేయిస్తూతన మిత్రులతో తోటి వారితో చేస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్నడు ఇప్పటికీ 49 సార్లు రక్తదానం చేసిన ఏకైక వ్యక్తి గాలి పెల్లికి ఒక్క ఫోన్ కాలుతో ఎక్కడ ఉన్న రక్తదానం చేస్తూ ఇప్పటివరకు ప్రత్యక్షంగా పరీక్షంగా 6000 మందికి అర్హులకు ప్రాణాలు కాపాడారు రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ ప్రతి ఇంటిలో ఒక రక్తదానం తయారు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు 150 మందికి పైగా కోవిడ్ వాళ్లకు ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడారు చిరంజీవి ఆక్సిజన్ బ్యాంకు ద్వారా150 మందికి ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు కాపాడారు కుమార్ ప్రవేట్ సమయంలో కరీంనగర్లో అనేకమంది ఉన్నట్టులకు అన్నదానం చేయించి ఆకలి తీరుస్తున్న కుమార్

# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్:**
**- పోలీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ:**
**- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్:**
**- మెగా జాబ్ మేళాకు విశేష స్పందన, సుమారు 8000 మంది హాజరు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్13, (నిజం చెపుతా%శీ%)యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణిలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్ ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్యూలు నిర్వహించి సెలెక్ట్ అయిన వారికీ తమ సంస్థల్లో పని చేసేందుకు నియామక పత్రాలను అందించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనువాస్ మాట్లాడుతూ, డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువత ఉద్యోగ అవకాశాలని అంది పుచుకోవాలని, కష్టపడి పని చేయాలనుకునే



యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజుల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయ వంతం చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీ ఎస్సీ ని చేపట్టునున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. దుబాయ్ ప్రతి నిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉపయోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పని చేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పని చేసేందుకు సిద్ధపడి వుండాలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత తధితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

**- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 13,( నిజం న్యూస్ )మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన 9వ తారీకు శనివారం రోజున టీంలీజ్ మరియు వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సందర్భంగా మండలంలోని యువతీ యువకులు శనివారం రోజున దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము .

**- ఉద్యోగ అవకాశాలు 250**
**- విద్యార్హత 10 పదవ తరగతి ఆపైన చదువులు**
**- శాలరీ 12 వేల నుంచి 30 వేల వరకు**

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్.. మరోసారి గడువు పొడిగించిన కేంద్రం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13 ( నిజం చెపుతాం )ఈ రోజుల్లో అన్నింటికి ఆధార్‌ను అనుసంధానం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎందుకంటే మోసాలు జరుగకుండా, అక్రమాలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. పాన్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు ఇలా ఎన్నో రకాల వాటికి ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిబంధనలు తీసుకువస్తుంది. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ఈ రోజుల్లో అన్నింటికి ఆధార్‌ను అనుసంధానం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎందుకంటే మోసాలు జరుగకుండా, అక్రమాలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. పాన్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు ఇలా ఎన్నో రకాల వాటికి ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిబంధనలు తీసుకువస్తుంది. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద రేషన్ తీసుకునే లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానించడానికి ప్రభుత్వం మూడు నెలల గడువును పొడిగించింది. 2024 సెప్టెంబర్ 30 వరకు వినియోగదారులు రేషన్ కార్డును ఆధార్‌తో




అనుసంధానం చేసుకోవచ్చని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. మునుపటి నోటిఫికేషన్‌లో, జూన్ 30, 2024 వరకు దీనికి సమయం ఇచ్చారు. ఫిబ్రవరి 2017లో, పిడిఎస్ కింద ప్రయోజనాలను పొందేందుకు ప్రభుత్వం రేషన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడాన్ని తప్పనిసరి చేసింది. అయితే, దాని గడువు ఇప్పటి వరకు అనేక సార్లు పొడిగించింది.నోటిఫికేషన్ ప్రకారం, నిర్ణీత గడువులోగా రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. లేదా ఆధార్ లేని లబ్ధిదారులు దాని కోసం దరఖాస్తు చేసి దాని రుజువును సమర్పించాలి. చాలా మంది పీడీఎస్ వినియోగదారులు ఇప్పటికే తమ రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. అప్పటి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి డిసెంబర్ 20, 2023న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో, ఇప్పటి వరకు 99.8 శాతం రేషన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానించబడి ఉన్నాయని చెప్పారు.

### ఎలా అప్‌డేట్ చేయాలి?

100 రోజుల్లో మోడీ ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలు.. యాక్షన్ ఏంటి?

రేషన్ కార్డ్ ఈ కేవైసీ ని పొందడానికి మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ చేసి ఉండాలి. అందులో నమోదు చేసిన బయోమెట్రిక్ వివరాల ప్రకారం రేషన్ కార్డు అప్‌డేట్ చేయబడుతుంది. మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ కాకపోతే మీరు ముందుగా దాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. రేషన్ కార్డు ఈ కేవైసీ కోసం మీరు రేషన్ పొందే దుకాణానికి వెళ్లాలి. అయితే మీరు రేషన్ కార్డు సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కూడా తనిఖీ చేయవచ్చు. ఒక్కో రాష్ట్రానికి ప్రత్యేక సైట్‌ను రూపొందించారు. మొత్తం సమాచారాన్ని నమోదు చేసిన తర్వాత మీరు రేషన్ కార్డు సమాచారాన్ని తనిఖీ చేయవచ్చు. దీని తరువాత సభ్యులందరూ వెళ్లి బయోమెట్రిక్ ప్రకారం ఈ కేవైసీ చేయించుకోవాలి.

## విద్యుత్ అధికారులతో సమీక్షలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి జూన్ 13(నిజం చెపుతాం )నారాయణఖేడ్ మండలానికి చెందిన విద్యుత్ అధికారులతో సమీక్షలో సంగారెడ్డి జిల్లా డి ఈ. మరియు ఏ డి గార్లతో కలిసి నిర్వహించిన శాసన సభ్యులు లిడాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మండలంలో విద్యుత్ సరఫరా మరియు అంతరాయల పై అధికారులను అడిగి కనుకున్నారు .. ప్రజలకి , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు , అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేలా చూస్తానని తెలియచేసారు , విద్యుత్ శాఖ సిబ్బంది సమయానికి స్పందించాలని, ఇక మీదట సమస్యలు రాకుండా చూడాలని అన్నారు ..పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అన్నారు .ఇకపై ఎలాంటి కంప్లైంట్ వచ్చిన సహించేది లేదని అన్నారు

## వెంగళాపూర్ లొ పొచమ్మ బోనాలు





గొల్లపెల్లి జూన్ 13 (నిజం చెపుతాం) మండలం లోని వెంగళాపూర్ గ్రామం లొ గౌడ,విశ్వబ్రాహ్మణ సంఘాల అద్వర్యం లొ వేరు వేరుగా గ్రామ దేవత పోచమ్మ బొనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు.వాతావరణంలో మార్పు జరుగుతున్న వేళ గ్రామం లొని ప్రజలు అందరిని చల్లంగా చూడాలంటూ గ్రామ దేవత పొచమ్మ తల్లికి గౌడ,విశ్వబ్రాహ్మణ సంఘాల అద్వర్యం లొ వేరు వేరుగా డప్పు చప్పుళ్లతొ మహిళలు నెత్తిన బొనాలతొ పోచమ్మ గుడి వద్దకు ఉరెగింపుగా వెళ్లి గుడి చుట్టు ప్రదక్షిణలు చేసి నైవేద్యం పెట్టి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మహిళలు, సంఘ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమం లొ మాజి సర్పంచ్ భల బక్తుల కిషన్ అనిత,గౌడ,విశ్వబ్రాహ్మ సంఘం అద్యక్షులు అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్, మగ్గిడి లక్ష్మణచారి గుర్రం మల్లేష్, గుర్రం మహేష్, రంగు వినోద్, రంగు శ్రీనివాస్, రంగు సత్తన్న, రంగు మహేష్ ,గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రొడ్డు మైసమ్మ కు మొక్కులు



గొల్లపెల్లి జూన్ 13 (నిజం చెపుతాం) అందరిని చల్లంగా చూడు తల్లి అంటూ జగిత్యాల జిల్లా టిప్పర్ యూనియన్ అద్వర్యం లొ రొడ్డు మైసమ్మకు మొక్కులు చెల్లించుకున్న సభ్యులు.ప్రతి రొజు వందల కిలొమీటర్లు రొడ్డు మార్గం ద్వారా టిప్పర్లు,లారీలతొ సరుకులు రవాణా చేస్తున్న మా ప్రయాణం సురక్షితంగా జరిగెలా చూడాలని కోరుతూ టిప్పర్ డ్రైవర్లు డప్పు చప్పుళ్లతొ రొడ్డు మైసమ్మ కు బొనం తీసి,యాటతొ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమం లొ అధ్యక్షులు జక్క మధుకర్,ఉపాధ్యక్షులు తాపల్ల శ్రీహరి,ప్రధాన కార్యదర్శి,సంపంగి సతీష్,కోశాధికారి ఇరుగదిండ్ల సంతోష్,ఎల్ల స్వామి,రాజేష్, అనిల్,దిలీప్,స్వామి,విజయ్, సలీం, షఫీ,రాయమల్లు, రమేష్, శ్రీకాంత్,రాజేందర్, రాజశేఖర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## బడి బాట



మెట్ పల్లి జూన్ 13 (నిజం చెపుతా%శీ%) జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో ప్రొఫెషర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫా%శీ%లను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు . మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ , మెప్మా ఈవో శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ మోహన్ ,మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ . పాఠశాల ప్రిన్సిపల్ కనకతార , ఎంపీడీవో రామకృష్ణ . కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 13(నిజం న్యూస్ ) సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వం హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా అత్యవసర సమయంలో ఉన్నవారికి కోసం , గర్భిణీల శీల కోసం , తలసేమియా చిన్నారులకు కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాము. నర్సంపేట నియోజకవర్గ పేద ప్రజలు వివిధ చికిత్సల కోసం నర్సంపేటలో కి వస్తున్నారు. నర్సంపేట ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వల్ల చాలా మంది పేద ప్రజలు సమయానికి రక్తం దొరకక ఇబ్బంది పడుతున్నారు . రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో జూన్ 14 , 2024 శుక్రవారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాము. 18 - 60 సంవత్సరాల మధ్య వయసు వారు , 50 కిలో ల కంటే ఎక్కువ బరువు కలిగి , ఆరోగ్యంగా ఉన్నవారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చును. రక్తదానం చేసి , ప్రాణదాతలు అవ్వండి. నర్సంపేట నియోజకవర్గ యువతీ , యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము. స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ మోటివేటర్ మరియు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105 , తోట రవి 8331933675 , గోంగళ్ళ అశోక్ 9963023009 , కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, (నిజం చెబుతాం):-అగ్ని ప్రమాదాల నివారణపై జిల్లా కోర్టులో గురువారం అగ్ని మాపక సిబ్బంది అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ అధికారులు ఈ కార్యక్రమం చేపట్టారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సునీత కుంచాల, ఇతర జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.